

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 24 జూన్ 2025 పేజీలు 14


# ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ జరపాలి

## బాధ్యులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలి : మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ



కమ్మదనం గ్రామంలో మొక్కలు నాటుతున్న ఎంపి డికె అరుణ



మీడియాతో మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 23) : వ్యక్తిగత స్వేచ్ఛను హరించేలా ఫోన్‌ట్యాపింగ్ చేయడం దారుణమని ఈ విషయమై సిబి విచారణ చేపట్టాలని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ డిమాం చేశారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం గ్రామంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా బీజేపి బూత్ కార్యకర్తల ఆధ్వర్యంలో అమ్మకు వందనం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కమ్మదనం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కార్యకర్తలు, నాయకులతో కలిసి ఎంపి డికె అరుణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపి అరుణ మాట్లాడుతూ అమ్మకు వందనం కార్యక్రమంలో బాగంగా కమ్మదనం గ్రామంలో 2 వేల మొక్కలు నాటడం అభినందనీయయమన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పెద్ద నేరమన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై గతం నుండి ఫిర్యాదులు చేస్తూనే వచ్చామని గుర్తుచేశారు. దంపతుల మధ్య జరిగిన సంభాషణను కూడా రికార్డు చేశారన్నారు. ఇలాంటి ఘటనలు చాలా దుర్మార్గమని వాఖ్యానించారు. ఒకరి స్వేచ్ఛను హరించడమే ఈ ట్యాపింగ్ వ్యవహారమని స్పష్టం చేశారు. రాజకీయ కారణాలు చెప్పి మామూలు కార్యకర్త ఫోన్ నెంబర్లు కూడా ట్యాపింగ్ చేయడం ఘోరమన్నారు. ఏప్రాంతాల్లో ట్యాపింగ్ జరిగాయో, దీని వెనక ఎవరు ఉన్నారు ?అనే విషయాలు బయటకు రావాలంటే సిబిఐ విచారణ జరగాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా అద్యక్షుడు రాజగోపాల్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందెబాబయ్య, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, నాయకులు చెంది మహేందర్ రెడ్డి, దేపల్లి అశోక్, మోహన్ సింగ్, విజయబాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, సుధాకర్, చెట్ల వెంకటేశ్, వంశీకృష్ణ, పేట అశోక్, రంగన్న గౌడ్, లష్కర్ నాయక్, అనిల్ గౌడ్, శ్రీరామ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## రాంపల్లి దాయర రైతుల విజ్ఞప్తి

### “కలెక్టర్రే జోక్యం చేసుకుని న్యాయం చేయాలి”

- సర్వే చేసి రాళ్లు వేశారు - రాజకీయ ఒత్తిడితో తిరగదోశారు !
- రాంపల్లి భూ వివాదంపై సోమవారం కలెక్టర్‌కు విజ్ఞప్తి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 23):** కీసర మండలం రాంపల్లి దాయర గ్రామంలో సర్వే నెం.617పై సాగుచేస్తున్న తమ పట్టా భూమికి సంబంధించి న్యాయం చేయాలంటూ బాధిత రైతులు సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌ను ప్రజావాణి సందర్భంగా కోరారు. మిగతా 3లో

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



3 లో

# నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను

# విజయవంతం చేయాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 23):మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో ఈ నెల 20వ తేదీ నుంచి 26 వరకు నిర్వహించనున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మిగతా 3లో

## ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 23): తుక్కుగుడా మున్సిపాలిటీలో డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవ సందర్భంగా సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షురాలు బరిగెల హేమలతరాజు గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. మిగతా 2లో

# ఇష్ట రాజ్యాంగ జల్‌పల్లి మున్సిపల్ సిబ్బంది పనితీరు

- వరంగల్‌కు సంబంధించిన సెల్ టవర్ దరఖాస్తుకు జల్ పల్లి కార్యాలయ సిబ్బంది అనుమతి
- పహాడీ షరీఫ్‌లో అక్రమ అనుమతితో నిర్మించిన సెల్ టవర్ ను తొలగించి, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి
- మున్సిపల్ ఆర్ఓ జ్యోతి రెడ్డికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 23):జల్ పల్లి కార్యాలయంలో నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ అధికారులను కోరారు. వరంగల్ జిల్లాలో మొబైల్ సెల్ టవర్ ఏర్పాటు కోసం అనుమతి పొందిన లేఖను హస్తలాఘవంతో మోసపూరితంగా తయారుచేసి, జల్ పల్లి లో అనుమతి పొందినట్లు నకిలీ లేక సృష్టించారని, దీనికి మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహించే సిబ్బంది చదవకుండా మున్సిపాలిటీ ముద్రవేశారని ఆరోపించారు. ఈ మేరకు సోమవారం షర్ఫుద్దీన్ హమేద్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి మున్సిపల్ రెవెన్యూ అధికారి జ్యోతి రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ అక్రమ కార్యకలాపంలో జల్ పల్లి మున్సిపాలిటీ ముద్రను మోసపూరితంగా ఉపయోగించి, అనధికారికంగా సెల్ టవర్ ఏర్పాటు చేసిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సెల్ టవర్ ఏర్పాటు చేసిన స్థలం ప్రభుత్వ స్థలం (సర్వేనెంబర్ 98) అని, ఈ స్థలం దుర్వినియోగం కాకుండా రెవెన్యూ అధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలంపై అక్రమ, మోసపూరిత కార్యకలాపాలను నిరోధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జల్ పల్లి మున్సిపాలిటీలో ఇటువంటి అవినీతి కార్యకలాపాలు జరుగుతున్నప్పుడు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలంపై అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే, టౌన్ ప్లానింగ్ అధికారుల ప్రమేయం ఉందనే అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఈ విషయంలో వారి పాత్రపై కూడా విచారణ జరపాలని, నకిలీ లేకపై మున్సిపాలిటీ ముద్ర వేయడంలో సహకరించిన వ్యక్తులు, సిబ్బంది, అధికారులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన సెల్ టవర్ పై టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రైయ్) కి ఫిర్యాదు చేస్తామని, అలాగే జల్ పల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి కార్యకలాపాలపై తెలంగాణ యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ)కి ఫిర్యాదు సమర్పిస్తామని షర్ఫుద్దీన్ హమేద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరిఫ్ అలీ, అజీమ్ ఖాన్, ఫైసల్ ఖాన్, మగ్దూమ్ పటేల్, షేక్ మొహమ్మద్ తదితరులు ఉన్నారు.

# పెండింగ్ బిల్లులకై కోర్టు మెట్లు ఎక్కనున్న మాజీ సర్పంచ్‌లు

- పదవీకాలం పూర్తయి ఏడాదిన్నర కాలం ముగిసినా సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల విడుదలలో ఉదాసీనతగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లుగా పనిచేసి అప్పులపాలై బిల్లులు విడుదల కాక ఆందోళనలో ఉన్నారు
- ఎన్నికల నిర్వాహణ, పెండింగ్ బిల్లుల విడుదలకై మాజీ సర్పంచుల అభ్యర్థనను స్వీకరించిన హైకోర్టు : సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 23): గ్రామసర్పంచ్‌లుగా పదవీకాలం పూర్తిచేసుకొని యేడాదిన్నర కాలం ముగిసినా తమకు రావాల్సిన పెండింగ్ బిల్లుల విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఉదాసీనతగా వ్యవహరిస్తున్నట్లు కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లుగా పనిచేసి అప్పుల పాలై బిల్లులు విడుదల కాక ఆందోళనకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామాల అభివృద్ధిని కాంక్షించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ సర్పంచ్‌ల ఫోరమ్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంను అభ్యర్థించినట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో సర్పంచుల సంఘం తరపున మాజీ సర్పంచులు తెలంగాణలో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టును సంప్రదించగా, సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టులో వాద ప్రతి వాదనలు జరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా హైకోర్టు పదవ న్యాయస్థానంలో సర్పంచుల తరపున న్యాయవాది గుమ్మల్ల భాస్కర్‌రెడ్డి కోర్టుకు తన వాదనలతో ఆర్టికల్ 243ఇ , 243ఐ ద్వారా సంక్రమించిన హక్కులను ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం, ఎన్నికల సంఘం కాలయాపన చేస్తుందని , వెంటనే రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘానికి సూచించాలని కోరినట్లు తెలిపారు. స్టాండింగ్ కౌన్సిల్ విద్యాసాగర్‌రావు, ప్రభుత్వం తరపున మహమ్మద్ ఒమర్ ఫరూక్ వాదనలను వినిపిస్తూ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేయడానికి ఆలస్యం అయిందని తద్వారా ఎన్నికల నిర్వహణకు కొంత సమయం కావాలని కోరినట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. ఇరువురి వాదనలు విన్న న్యాయమూర్తి ఎన్నికలు నిర్ణీత సమయంలో నిర్వహించే విధంగా ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి ఆదేశిస్తామని తుది తీర్పును రిజర్వ్ చేసినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల పెండింగు బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించే లోపు విడుదల చేయాలని లేని పక్షంలో మరొకసారి హైకోర్టును ఆశ్రయించనున్నట్లు ఆయన వెల్లడించారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి : గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్23): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలుసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థమాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని పోరండ్ల,కోళ్ళపడుకల్, లిల్లిపూర్,గట్టుపల్లి,పడుమటి తండ గ్రామలలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి కమిటిలపై చ ర్చించారు. ఈ సందర్భంగా పాండు రంగారెడ్డి మాట్లాడుతూ... ఎఐసిసి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గంలో అడుగులు ముందుకు వేస్తోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీసీసీ అధ్యక్ష పదవి మినహాయించి మిగిలిన కమిటీలన్ని దాదాపుగా రద్దు అయ్యాయాని, పార్టీ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలన్న పిసిసి ఆదేశం మేరకు, పార్టీ సంస్థాగత ఎన్నికల పరివేక్షకుల సూచనలతో మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కెఎల్‌అర్ సమన్వయంతో నియోజకవర్గంలో కమిటీల ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధం అవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ యుగంధర్ గౌడ్, సభ్యులు బండ వేణుగోపాల్, యాదయ్య ముదిరాజ్,జాపాల బలరామ్,శ్రీనివాస్ కురుమ,జ్ఞానేశ్వర్ చారీ, ఏకుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం

**మొదటిపేజీ తరువాయి...** అంతకు ముందు మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుఆర్పించారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,నియోజకవర్గ ఇంచార్జీ అందెల శ్రీరాములుయాదవ్, బీజేపీ మాజీ కౌన్సిలర్లు బోధ యాదగిరిరెడ్డి, ఎరుకల శివకుమార్ గౌడ్, రాజమోని రాజు , మాజీ మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ కృష్ణ గౌడ్, జిల్లా నాయకులు గొరిగే దేవేందర్, బాలరాజ్, బరిగెల శ్రీధర్, పల్లె జంగయ్య, దొంత్రమోని రాజు, రాకూరి రవి, దేవేందర్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, జాపాల దీక్షిత్, రాష్ట్ర,జిల్లా,బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది

- బీజేపీ శక్తి కేంద్ర ఇంచార్జ్ పొలమోని భిక్షపతియాదవ్
- తాళ్లపల్లి గూడ గ్రామంలో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 23) : దేశం కోసం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిదని బీజేపీ సీనియర్ నాయకులు శక్తి కేంద్ర ఇంచార్జి పొలమోని భిక్షపతియాదవ్ పేర్కొన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా సోమవారం మండలంలోని తాళ్లపల్లి గూడ గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శక్తి కేంద్ర ఇంచార్జీ పొలమోని భిక్షపతియాదవ్ మాట్లాడుతూ.. ఒకే ప్రధాని.. ఒకే జెండా..ఒకే చట్టం అనే నినాదంతో జన సంఘ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం ప్రాణాలర్పించారని గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్ప జాతీయవాది శ్యామ్ ప్రసాద్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ బూత్ అధ్యక్షులు కాస యాదయ్య, నాయకులు హరికిషన్, వెంకటేష్, రాజు, శ్రవణ్, భాను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌదరి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు డ్రగ్స్ అవగాహన



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:23): మండల కేంద్రము లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం నాడు షాద్ నగర్ రూరల్ సి ఐ. నర్సయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శుభ సాయంత్రం అందరి విద్యార్థులకు అని ఆయన చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని సి ఐ తెలిపారు. ప్రస్తుతం దేశంలో మాదక ద్రవ్యాలు సేవిస్తూ న్నారని, డ్రగ్స్ నిర్మూలన కోసం ఈ రోజు మీ పాఠశాలలో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నే పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి ప్రతిగటించి మారక ద్రవ్యాన్ని తరిమి కొట్టాలని సి ఐ. నర్సయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ. విజయ్. చౌదరి గూడెం పోలీస్ స్టేషన్ బృందం. పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు. ఉపాధ్యాయ బృందం. వివిధ తరగతుల విద్యార్థు లు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగను కలిసిన జలపల్లి నరేందర్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 23) : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్యశ్రీ మంద కృష్ణ మాదిగను, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను తెలంగాణ టీపీసీసీ ఎస్సీసెల్ ఉఫాధ్యక్షులు జలపల్లి నరేందర్ మల్ మర్యాద పూర్వకంగా కలిశి అభినందించారు. ఈ కార్యక్రమంలో సాతంరాయి మాజీ ఉఫసర్పంచ్ భవాని మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుగంటి యాదయ్య. తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను

# విజయవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి... ఈ నెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. వారం రోజుల పాటు చేపట్టే కార్యక్రమాల విజయవంతానికి చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ వికారాబాద్ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను గుర్తించి, వాటి రవాణా, విక్రయాలు, వినియోగం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఎవరు కూడా పెడదోవ పేట్టకుండా భావి పౌరుల భవిష్యత్తును కాపాడాలని హితవు పలికారు. ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడకుండా అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తూ అంకితభావంతో కృషి చేయాలన్నారు. విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేసి అవి క్రియాశీలకంగా పని చేసేలా చూడాలన్నారు. రానున్న రోజుల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలిపే సందేశాత్మక వీడియోను అన్ని స్కూళ్ళు, కాలేజీలలో ప్రదర్శించాలని, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలను జాగృతం చేయాలన్నారు. ఈ నెల 25 మాదకద్రవ్యాల నియంత్రణ అంశంపై పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని అన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల గురించి ప్రజలు సమాచారం అందించేందుకు వీలుగా వివిధ టోల్ ఫ్రీ నెంబర్‌ల గురించి ప్రచారం చేయాలని ఆయన సూచించారు. గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని జిల్లా ప్రజలకు సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిని గుర్తించి, ఆ వ్యసనం బారి నుండి బయటపడేలా వారిని డీఅడిక్షన్ కేంద్రాలలో చేర్పించి తగిన చికిత్స జరిపిస్తూ కౌన్సిలింగ్ ఇప్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వాడకం పై ప్రతిజ్ఞ చేశారు.జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ.... ఆరు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించాలని, వాటిపై అందరికి అవగాహనా కలిపించాలని, ప్రతి రోజు చేయాల్సిన కార్యక్రమాలు స్లొగన్స్, మత్తు పదార్థాల నివారణ వాడకం వల్ల జరిగే అనర్థాలపై పిపిటి ద్వార విద్యార్థులకు, యువతకు కళాశాలలో, స్కూల్స్ లో తప్పని సరిగా అవగాహనా కలిపించాలని అన్నారు.

ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం రూపొందించిన గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి ,జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణ వేణి, డిఎస్‌పి జానయ్య,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వెంకట రావణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి దాయర రైతుల విజ్ఞప్తి

# “కలెక్టరే జోక్యం చేసుకుని న్యాయం చేయాలి”

మొదటిపేజీ తరువాయి...

“సర్వే ఆధారాలు ఉన్నా... రాజకీయ ఒత్తిడితో నివేదికను దాచిపెడుతున్నారు. కలెక్టరే జోక్యం చేసుకుని నివేదికను విడుదల చేసి మాకు న్యాయం చేయాలి” అని వారు వాపోయారు.

గ్రామంలోని సర్వే నెం.617 పై ప్రభుత్వం అక్రమ ఆక్రమణకు పాల్పడిందని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ఇటీవల మండల సర్వేయర్ పంచుల సమక్షంలో సర్వే జరిపి బౌండరీ రాళ్లు వేశారని, అయితే రెండు రోజుల్లోనే తహసీల్దార్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది వాటిని తొలగించారని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

“సర్వే చేశాం – రాళ్లు వేశాం” “వెనక్కి తీసాం – ఎందుకంటే...

2025 జనవరి 2న రైతులు దాఖలు చేసిన దరఖాస్తుపై రెవెన్యూ శాఖ ఫిబ్రవరి 13న స్పందించి సర్వే నిర్వహించింది. సర్వే నెం.617 (పట్టా భూమి) మరియు సర్వే నెం.618 (ప్రభుత్వ భూమి)ల మధ్య హద్దులను స్పష్టంగా గుర్తించి బౌండరీ రాళ్లు వేసింది. పంచనామా చేసిన అనంతరం సంబంధిత రైతుల సంతకాలతో పూర్తి నివేదిక సిద్ధమైందని వారు తెలిపారు.

అయితే ఫిబ్రవరి 15న తహసీల్దార్ ఆదేశాలపై రాళ్లను తొలగించడంతో వ్యవహారానికి మలుపు వచ్చిందని రైతులు చెప్పారు. అప్పటి నుంచి పలుమార్లు తహసీల్దార్‌ను కలిసినా, “రాజకీయ ఒత్తిడి ఉంది” అనే సమాధానం తప్ప, సర్వే పంచనామా నివేదికను కానీ, స్కెచ్ మ్యాప్‌ను కానీ ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కలెక్టర్‌కు నాలుగు దఫాల వినతులు – ఇంకా నిశ్శబ్దమే!**

బాధితులు ఏప్రిల్ 22న కలెక్టర్‌కు తొలి వినతిని సమర్పించారు. ఆపై మే 5, 7, 26, జూన్ 16 తేదీల్లో ప్రజావాణి ద్వారా మరిన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటి వరకు స్పందన రాలేదంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

–

**పట్టాదారి భర్తపై పోలీస్ కేసు – అసత్య ఆరోపణలేనన్న వాదన**

పట్టాదారుల్లో ఒకరైన కామసాని రేణుక భర్త కామసాని సుధాకర్ రెడ్డిపై తహసీల్దార్ ఫిర్యాదుతో మే 5న కీసర పోలీస్ స్టేషన్‌లో క్రైం నం.393/2025గా కేసు నమోదైందని తెలిపారు. ఇది పూర్తిగా అసత్య ఆరోపణలేనని, భూమి తమదేనని గత సర్వేలు తేల్చాయని, నేరపూరిత ముద్ర వేయడమే తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని బాధితులు అన్నారు.

**రైతుల విజ్ఞప్తి: “కలెక్టరే జోక్యం చేసుకోవాలి”**

“మా భూమిపై అధికారుల తీరుతో న్యాయం దూరమవుతోంది. సర్వే ఆధారాలన్నీ ఉన్నా%ా% రాజకీయ ఒత్తిడి పేరుతో నివేదిక ఇవ్వకపోవడం దుర్మార్గం. కలెక్టరే స్వయంగా జోక్యం చేసుకుని నివేదిక విడుదల చేసి, ప్రభుత్వం తమ భూమిని మాకు అప్పగించి న్యాయం చేయాలి” అని రైతులు కలెక్టరేట్ వద్ద మీడియాకు విన్నవించారు.

ఈ సందర్భంగా కామసాని రేణుక, రామిడి శ్రీనివాస్, రామిడి సంజీవ రెడ్డి, కందాడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి రాజి రెడ్డి, కామసాని బాల్ రెడ్డి, జక్కుల త్రిలోక్ రెడ్డి తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 23):** ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో వన్ మెడీ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో బిపి, బిల్ రూబిన్ టెస్ట్ ద్వారా కొలెస్ట్రాల్, కిడ్నీ, లివర్, కాల్షియం, క్రియాటిన్ తదితర ఉచిత పరీక్షలు నిర్వహించారు. మొబైల్ క్లినిక్‌లో పరీక్షల నిమిత్తం వచ్చిన ఉద్యోగులు, ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మనుషుల జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణం మార్పుల వల్ల అనారోగ్యాలకు గురవుతున్నామన్నారు. నేడు కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు, ఉద్యోగులకు వన్ మెడి హబ్ ఆధ్వర్యంలో ఆరోగ్య వైద్య పరీక్షలు చేపట్టి రిపోర్టులకు అనుగుణంగా తగు సూచనలతో పాటు, వైద్య



సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఉచిత శిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన అన్నారు.జిల్లాలో క్షయ వ్యాధిని నిర్మూలించే దిశగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా దీర్ఘకాలంగా దగ్గుతో బాధపడేవారు క్షయ వ్యాధి పరీక్షను తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులుగా గుర్తించినట్లయితే వారికి ఉచితంగా మందులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఎంహెచ్ఓ వెంకటరవణ, వైద్య శిబిరంలో వన్ మెడీ హబ్ ఫౌండర్ సంతోష్, డాక్టర్ శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్ రాహుల్‌తో పాటు సిబ్బంది, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం

### చేసిన దుండగులను వెంటనే గుర్తించి చట్టరీత్య చర్యలు తీసుకోండి

### కులకచర్ల ఎస్సైకు పరిగి ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ ఆదేశం...



పరిగి. మేజర్ న్యూస్ (జూన్ 23). కుల్కచర్ల మండలం పుట్ట పహాడ్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహన్నీ ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులకు వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ కు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమోహన్ రెడ్డి ఫోన్లో ఆదేశించారు. సీసీ కెమెరాలు మరియు సమీప గ్రామాల ప్రజలను విచారించి తక్షణమే దుండగులను పట్టుకోవాలని సూచించారు. మహానుభావుల విగ్రహాల పట్ల ఇలాంటి చర్యలు చేయడం చట్ట విరుద్ధం అని ఇలాంటి చర్యలు సహించబోమని తెలిపారు.

## మౌలిక వసతులు కల్పించండి...

### ప్రజావాణిలో పీర్జాదిగూడ కమీషనర్‌కి

### సాయిప్రియ కాలనీవాసుల వినతి



ప్రజావాణిలో కమిషనర్ త్రిలేశ్వర్ రావుకి వినతి పత్రం అందజేస్తున్న చేస్తున్న సాయిప్రియ కాలనీ వాసులు.

**మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్ 23**

పీర్జాదిగూడ నగర పాలక సంస్థ 3వ డివిజన్ సాయిప్రియ కాలనీలో మౌలిక సదుపాయలు కల్పించాలని సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో సాయి ప్రియ కాలనీ అధ్యక్షుడు పులగం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావుకి వినతిపత్రం అందజేశారు. కాలనీలో 600 పైగా కుటుంబాలు నివాసముంటున్న అక్కడ కనీస వసుతులు లేవని, డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్, రోడ్లు లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు కమీషనర్ త్రీలేశ్వర్‌కి వినతి పత్రం అందజేసినట్లు సాయిప్రియ నగర్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలు గుర్తించి త్వరితగతిన డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి వసతి పనులను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.రంజిత్ కుమార్, సాగర్ చారి, రమేష్ చారి. ఆర్.రమేష్, దయాకర్ రెడ్డి, శంకర చారి. జి. నర్సింహా, పాల్గొన్నారు.

## కార్పోరేట్ సెలూన్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నాం...




వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 23): వికారాబాద్ జిల్లా కేంద్రంలో నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జూన్ 22 మరియు 23 తేదీలలో రెండు రోజుల పాటు కటింగ్ షాపులను మూసివేశారు. వికారాబాద్ పట్టణంలో ఓ వర్గానికి చెందిన వ్యక్తి సెల్యూన్ ఏర్పాటు చేయడం నిరసన చేపట్టి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ... కొంతమంది ఇతర వర్గానికి చెందిన వారు ఈ వృత్తిలోకి ప్రవేశించే యత్నం చేస్తున్నారన్నారు. ఇది మా వృత్తి మాత్రమే కాదు, ఇది మా జీవనాధారం అని ఇతర వర్గాలు దీనిని చేపడితే తమ కుటుంబాలపై ప్రభావం పడుతుందన్నారు. అలాగే అధికారులను, స్థానిక నాయకులను తమ వృత్తి పరిరక్షణకు మద్దతివ్వాలని కోరారు. వృత్తి పరిరక్షణ కోసం శాంతియుతంగా చేపట్టిన ఈ ఆందోళనకు విశేష స్పందన లభించిందన్నారు.

# ప్రజలకు శాపంగా కాంగ్రెస్ పాలన



▶▶ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జంకు ▶▶ చెత్త తీయలేని వారు అభివృద్ధేమి చేస్తారు ▶▶ గ్రామాలలో చెత్త ట్రాక్టర్లకు డీజిల్ కరువు ▶▶ సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ▶▶ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 23): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, ప్రజలకు కాంగ్రెస్ పరిపాలన శాపంగా మారిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి మండి పడ్డారు. సోమవారం మేజర్‌న్యూస్‌తో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల గడువు ముగిసినా ఎన్నికలు నిర్వహించేందుకు జంకుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పనితీరు పట్ల గ్రామాలలో వ్యతిరేకత పెరిగిపోయిందన్నారు. గ్రామాలలో నిరంతరం చెత్త సేకరించే ట్రాక్టర్లకు సరిగా డీజిల్ పోయించలేని స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సరైన సమయంలో జరపకపోవడంతో నిధుల లేమితో అడిగేవారు లేక గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. పంచాయితీ కార్యదర్శులను నియమించి వారికి బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం వారిపై మోయలేని బారాన్ని మోపుతుందన్నారు. 70 శాతానికి పైగా గ్రామాలలో చెత్త సేకరణ చేసే ట్రాక్టర్లకు డీజిల్ ఖర్చులు భరించ లేక నిలిచిపోయినట్లు తెలుస్తుందన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గ్రామాలలో నిర్ణీత సమయంలో చెత్త సేకరణ చేయకపోతే కుప్పలుగా పేరుకుపోయి ప్రజలు సీజనల్ వ్యాధులకు గురై అనారోగ్యాల భారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. ఇప్పటికే సరైన సమయానికి గ్రామ పంచాయితీలో పనిచేసే సిబ్బందికి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం పాలనా పరంగా పూర్తిగా విఫలయయ్యిందని, కనీసం చెత్త ట్రాక్టర్ల నిర్వహణ సరిగా చేయలేకపోతున్న కాంగ్రెస్ పాలన చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చే శారు. పంచాయతీ కార్యదర్శులపై బారం మోపి పాలకులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఎంతసేపు ప్రతిపక్ష పార్టీ నాయకులపై నోరు పారేసుకోవడం మాని ప్రజలకు అవసరమైన పనులపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా అధ్వానంగా అస్తవ్యస్తంగా తయారయ్యిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను మరచిన కాంగ్రెస్ కనీసం గ్రామాలలో ప్రజల అవసరాలను తీర్చాలని డి మాండ్ చే శారు. ప్రజలకు మాయమాటలు చెప్పి కాలం వెల్లదీయకుండా వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందనే విషయాన్ని పాలకులు మరవరాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేఖత బయటపడాలంటే స్థానిక సంస్థల ఎన్నికలు జర గాలన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపి రాష్ట్రంలో తమ పనితీరు ఎలా ఉందో చూసుకోవాలని హితవుపలికారు.

## నమ్మించి మోసగించారని..
# హైటెక్ టెక్స్‌టైల్స్ పార్క్ ఎదుట షేర్ హోల్డర్స్ ధర్నా

▶▶ గేటు బద్దలు కొట్టి టెక్స్‌టైల్స్ గేటు ముందు అసోసియేషన్ సభ్యులు, రైతుల ఆందోళన ▶▶ అనుమతి లేకుండా ధర్నా చేయడంపై ఎస్.ఐ మండిపాటు

నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 23): మాతో డబ్బులు పెట్టుబడి పెట్టించి, ప్లాట్లు అమ్మ చూపి, షేర్ హోల్డర్లుగా నమ్మించి మోసం చేశారని మండిపడుతూ నందిగామ మండలం చేగూరు గ్రామ శివారులోని హైదరాబాద్ హైటెక్ టెక్స్‌టైల్స్ పార్క్ ఎదుట టెక్స్‌టైల్స్ పార్క్ అసోసియేషన్ సభ్యులు, వెల్ఫేర్ సొసైటీ షేర్ హోల్డర్లు, రైతులు ఆందోళన చేపట్టారు. బాధితులకు న్యాయం చేసేవరకు ఆందోళన విరమించేది లేదని నాయకులు అడ్డగుట్ట పురుషోత్తం, గడ్డం దేవదానం, చిన్నం వెంకటరమణలు ఆందోళనకు మద్దతు పలికారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ హైటెక్ టెక్స్‌టైల్స్ పార్క్‌గేట్ ముందు షేర్ హోల్డర్స్ బాధితులతో కలిసి ధర్నా చేస్తుండగా చుట్టుపక్కల గ్రామాల రైతులు అసోసియేషన్ సభ్యులపై విరుచుకుపడ్డారు. మా పిల్లలకు ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి మా భూములన్ని తక్కువ ధరకు కొనేశారని, అంతేకాకుండా నమ్మించడానికి పిల్లలకు శిక్షణ ఇచ్చి చేతులెత్తేశారని, మాకు న్యాయం జరుగకపోతే మేము ఇచ్చిన భూములను తిరిగి ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. దీంతో షేర్ హోల్డర్లు ఒకింత షాక్ కు గురై బిత్తరపోయారు. ఈ సందర్భంగా అనుమతి లేక కంపెనీ ఆగిపోయిన సందర్భంలో కంపెనీలో మా షేర్ ఉందని, గేటు ముందు ఆందోళన చేయడంతో పాటు గేటు ధ్వంసం చేసి లోపలికి వెళ్లి వారు అలజడి సృష్టించారు. ఇదిలా వుండగా ఏమైనా లావాదేవీలు ఉంటే వారు వారు మాట్లాడాల్సింది పోయి సంబంధం లేని వ్యక్తులను పిలిపించుకొని అమాయక రైతులను రెచ్చగొట్టి కొందరు నాయకులు ప్రశాంతమైన పల్లెల్లో చిచ్చు



రేపడం చర్చనీయాంశంగా మారింది. టెక్స్‌టైల్స్ పార్క్ గేట్‌ముందు రైతుల చేపట్టిన ఆందోళన పట్ల ఎస్.ఐ దేవరాజ్ అసహనానికి గురయ్యారు. ఎలాంటి అనుమతి లేకుండ ధర్నా ఏంటని, అనుమతిలేకుండ చేపట్టిన ఆందోళనతో వాహనాలకు ఆటంకం కలిగించడం ఏమిటని నిలదీశారు. బిజెపి పద్మశాలి సంఘంనేత సుధాకర్‌తో కాసేపు చర్చలు జరిపిన అనంతరం బాధితులకు ఆయన అండగా ఉంటానని భరోసా ఇవ్వడంతో రైతులు వెనుతిరిగారు.

# ఎట్టకేలకు తుమ్మల పల్లి నుండి మొగలీ గిద్ద రోడ్డు బ్రిడ్జి నిర్మాణంకు ప్రతిపాదనలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:23): ఎన్నో ప్రభుత్వాలు మారిన ఈ బ్రిడ్జి కి మోక్షం రాలేదు. గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన దశలో గ్రామానికి వచ్చిన శంకర్ మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నేను అందుబాటులో ఉండి ఈ బ్రిడ్జి నిర్మాణం కు సహకరిస్తానని హామీ ఇచ్చారు అని ఆ గ్రామ మహమ్మద్ హర్షద్ తెలిపారు. ఆనాడు ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ అని ఆయన అన్నారు. సోమవారం నాడు షాద్ నగర్ పంచాయతీ రాజ్ శాఖ డీ ఈ. శ్రీనివాస్. ఏ ఈ. వంశీ లను ఎమ్మెల్యే శంకర్ ఆదేశాల మేరకు ఈ రోజు తుమ్మల పల్లి నుండి మొగ లీ గిద్ద రోడ్డు లోని బ్రిడ్జి నిర్మాణం కు స్థలాన్ని సందర్శించి ప్రతి పాదనలను తయారు చేసి ఎమ్మెల్యే శంకర్ కు ఇస్తామని డీ ఈ తెలిపినట్టు హర్షద్ తెలిపారు. అలాగే గ్రామములోని మురుగునీరు కూడా ఆ వాగు వరకు ప్రతి పాదనలు తీసుకున్నట్టు, ఈ దే కాక అబ్దుల్ రసూల్ ఇంటి నుంచి సహకారి రమేష్ ఇంటివరకు సి సి రోడ్డు ప్రతి పాధనాలు తిసుకుకవెళ్ళినట్టు హర్షద్ తెలిపారు. ఎమ్మెల్యే శంకర్ కు గ్రామస్తులు. రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్ట రజిత వెంకటయ్య. సలీమ్ అజమ్ పటేల్. గొల్ల బాలయ్య. బంగారు అంజయ్య. చిల్లు మరీ చెన్నయ్య. పిట్ట జంగయ్య. తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప జాతీయవాది శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 23): భారత దేశంలో ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని, ఒకే విధానం ఉండాలని ఆకాంక్షించిన గొప్ప జాతీయవాది డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ పేర్కొన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోడి పిలుపు మేరకు సోమవారం మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో సింగిల్ విండో డైరెక్టర్ గౌర వెంకటేష్, బూత్ అధ్యక్షులు నాగటి రాజు, తాళ్ల విష్ణుగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఏకుల మల్లేష్, సీనియర్ నాయకులు తొంట కుమార్, ఏకుల లింగం, మన్ను సత్తయ్య, గొరిగె మల్లేష్, ఉపాధి హామి మహిళలతో కలిసి 50 మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఒకే దేశం, ఒకే రాజ్యాంగం ఒకే ప్రధాని నినాదంతో భారత దేశాన్ని విడగొట్టే 370 జీవోను వ్యతిరేకిస్తూ పోరాటం చేసి భారత ఆత్మబలిదానం చేసుకున్న మహనాయకుడు శ్యామ్‌జీ అని తెలిపారు.

# పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 23):పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని అగర్‌మియాగూడ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మంజూరైన ఇండ్ల లబ్దిదారులు లిక్కి జ్యోతి శ్రీనివాస్‌రెడిడ, నీరటి మమత మహేందర్, అందె సువర్ణ జైపాల్, తిక్కల ప్రమీలమ్మలకు ప్రొసిడింగ్‌లు అందించి, ముగ్గులు పోసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని,లబ్దిదారులకు 5 లక్షల చొప్పున ప్రభుత్వం అందిస్తుందని శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఇల్లు పొందిన లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, ఇందిరమ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలి దివస్...

జోహార్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జీ...



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 23): గొప్ప జాతీయ వాద నాయకుడు సంఘసంస్కర్త భారతీయ జన సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ కార్పొరేషన్ లెనిన్ నగర్ రైతు బజార్ వెనకాల శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహరాజ్ జగదాంబ అమ్మవారి దేవాలయం దగ్గర వివిధ కాలనీలలో ఉదయం భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పంతంగి రాజు భూపాల్ గౌడ్ ఆదేశానుసారం పర్యావరణ పరిరక్షణ అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా రెండు వందల చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్, చెవ్వా శ్రవణ్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జైత్ర హాస్పిటల్, కేఎల్ఆర్ పార్కు, రావల్‌కోల్ బఫర్ జోన్‌లో అక్రమాలు

- సోమవారం కలెక్టర్ ప్రజావాణిలో సిపిఎం ఫిర్యాదు
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం



కలెక్టర్‌కు ప్రజావాణిలో పిర్యాదు చేస్తున్న సీపీఎం మండల శాఖ ప్రతినిధులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జూన్ 23):** జిల్లాలో అక్రమ నిర్మాణాలు, బఫర్ జోన్ భూములలో జరుగుతున్న వెంచర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం పార్టీ మేడ్చల్ మండల శాఖ తరపున సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎం.పి. నరేష్ మాట్లాడుతూ, "గత రెండు నెలల క్రితం మేడ్చల్ పరిధిలోని జైత్ర హాస్పిటల్, కేఎల్ఆర్ పార్కు ప్రాంగణాల్లో కమర్షియల్ షెడ్ల నిర్మాణానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. అంతేగాక, 15 రోజుల క్రితం రావల్‌కోల్ గ్రామంలోని సర్వే నంబర్ 575 బఫర్ జోన్‌లోకి వస్తుంది. అయినప్పటికీ అక్కడ వ్యాపార వెంచర్ వేయడం కొనసాగుతోంది" అని తెలిపారు. ఈ మూడు అంశాలపై ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, హెల్త్ డిపార్ట్‌మెంట్, ఇరిగేషన్ శాఖ, మున్సిపల్ శాఖల నుంచి ఏ ఒక్క డిపార్ట్‌మెంట్ కూడా ప్రాథమిక దర్యాప్తు చేయకపోవడం బాధాకరమని విమర్శించారు. "ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన తరువాత కూడా స్పందించకపోవడం అనేక అనుమానాలకు దారి తీస్తోంది. సంబంధిత శాఖలు వెంటనే స్పందించి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి. నర్సింగ్ రావు, ఏ. కొమురయ్య, పూజ, బాలకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి..

- బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్
- కుల్కచర్ల నుండి పుట్ట పహాడ్‌కు పాదయాత్ర



నిరసన తెలుపుతున్న బిజెపి నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 23):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడుల వెంకటేష్ ముదిరాజ్, దిశా అడ్వైజరి కమిటీ మెంబర్ జానకిరామ్ చౌహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పుట్టాపహాడ్ లో గుర్తుతెలియని దుండగులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. దీంతో మండల బిజెపి నాయకులు కుల్కచర్ల నుండి పుట్టాపహాడ్ వరకు పాదయాత్రగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులను వెంటనే గుర్తించి బహిరంగంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చంద్రలింగం, సందని బిచ్చయ్య, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చలివేంద్రం మహేష్, మండల కోశాధికారి కాటన్ పల్లి ప్రవీణ్, కార్యదర్శి రామచంద్రయ్య, బీజేపీ నాయకులు బెందురు ఆంజనేయులు, హన్మంతు, బైకాడి వెంకటేష్, ప్రశాంత్, శివ, శ్రీను, సంతోష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిట్ విచారణకు వరుసగా హాజరవుతున్న తాండూరు నేతలు...

- జూబ్లీహిల్స్ పిఎస్, మెట్లు ఎక్కిన నేతలు
- విడి విడిగా స్టేట్ మెంట్స్ రికార్డు చేసిన సిట్ బృందం




విచారణ జరుగుతున్న జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్.

**తాండూరు, మేజర్ న్యూస్ (జూన్ 23):** తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర సంచలనం, రచ్చ రచ్చ గా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో పలువురు వరుసగా సిట్ ముందు హాజరువుతున్నారు. రాష్ట్రము లో అరువంద లకు పైగా మంది, వివిధ పార్టీలకు చెందిన నేతలు, పలువురి ఫోన్స్ ట్యాప్ ఐన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం కు చెందిన దాదాపుగా పదికి పైగా మంది నేతల ఫోన్లు ట్యాప్ అయ్యాయి.ఇందులో సిట్ పిలుపు మేరకు సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ధార సింగ్, పెద్దేముల్ మండలం కు చెందిన మైపాల్ రెడ్డి, ప్రభుత్వఉద్యోగి ఐన టీచర్ నర్సిరెడ్డి,నేతలు వికాస్ జ్యోషి, ఆర్‌బీఓ ఎల్ ప్యాక్టరీ అధినేత ఐన శ్రీనివాస్ రెడ్డి పి ఏ విష్ణు, తదితరులు హాజరై నారు. రెండు రోజుల ముందే డాక్టర్ సంపత్ కుమార్ కూడా హాజరై స్టేట్ మెంట్ ఇచ్చారు. ఇందులో మరికొందరు కూడా హాజరు కావాల్సి ఉంది సిట్ అధికారులు ఒక్కొక్కరిని సపరేట్‌గా పిలిసి సుమారుగా పది నుండి పది హేను నిముషాల పాటు విచారణ చేసి స్టేట్ మెంట్ రికార్డు చేస్తున్నారు. సిట్ బృందం రాజకీయ కోణంతో పాటు పలు వివరాలు అడిగి స్టేట్ మెంట్ రికార్డు చేసినట్లు విచారణ కు వెళ్లిన పలువురు నేతలు సూర్య ప్రతినిధితో చెప్పారు. గతంలో బీఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరిగింది ముఖ్యంగా అప్పట్లో తాండూరు ఎమ్మెల్యేగా ఉన్న పైలెట్ రోహిత్ రెడ్డి ప్రత్యేకంగా కొందరి ఫోన్స్ ట్యాపింగ్ చేహించడం జరిగింది అని చెప్పవచ్చు. కొందరిపై రాజకీయ ద్వేషం తో మరికొందరు తన కు దగ్గరగానే ఉన్నట్లు నటిస్తూ కాంగ్రెస్ పార్టీ నేతలకు సమాచారం ఇస్తున్నట్లు తెలువడంతో ట్యాపింగ్ చేయించినట్లు రోహిత్ రెడ్డి అనుచరులే చెప్పుతున్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ పై తాండూరు ప్రాంతం లో రక రకాల చర్చ జరుగుతుంది మంచి నేతల ఫోన్లు ట్యాప్ చేయడం తప్పు అని. డబల్ గేమ్ ఆడే వారి ఫోన్లు ట్యాప్ చేయడం మంచిదే నని అంటున్నారు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ముమ్మందు ఎలా ఉంటుందో అని చర్చ సాగుతుంది.

# ఫిజియోథెరఫిస్టుల కోసం ధరఖాస్తులు ఆహ్వానం

## జిల్లా విద్యాధికారి రేణుకాదేవి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 23)ః వికారాబాద్ జిల్లాలోని (09) తాండూరు, బషీరాబాద్,మర్పల్లి, బొమ్రాస్పేట,ధారూర్, చౌడాపూర్, కోట్ పల్లి, బంట్వారం ,కుల్కచర్ల మండలాల్లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు భవిత సెంటరు లలో ఫిజియోథెరపీ చేయుటకు అవసరమైన ఫిజియోథెరపిస్ట్ ల కోసం అర్హులైన బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ తో పాటు పార మెడికల్ అసోసియేషన్లో రిజిస్ట్రేషన్ కలిగిన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డిఈఓ రేణుకాదేవి పేర్కొన్నారు. పై అర్హతలు కలిగిన జిల్లా స్థానిక అభ్యర్థులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వికారాబాద్ లో తమ దరఖాస్తులను తేదీ: 28.06.2025 వరకు సమర్పించాలన్నారు.

## బాబా సాహెబ్ అంబేత్కర్ విగ్రహాన్ని

# ధ్వంసం చేయడం బాధకారం...

## మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి...



**పరిగి. మేజర్ న్యూస్ (జూన్ 23)** కుల్కచర్ల మండలంలోని పుట్టపహాడ్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, మేధావి బడుగు బలహీన వర్గాల పెన్నిధి, మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంబడే పట్టుకొని చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆనాడు అంబేద్కర్ రాజ్యాంగం రాయకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేదే కాదన్నారు. ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరం అని, దీని పైన ఎంక్వయిరీ వేసి విచారణ జరిపి, ఇలాంటివి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను

# పోలీసులు వెంటనే అరెస్టు చేయాలి

### ప్రజా సంఘాలు, అఖిలపక్షం ఆధ్వర్యంలో కుల్కచర్లలో నిరసన



కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 23):** కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని ప్రజాసంఘాలు అఖిలపక్ష ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, అంబేద్కర్ సంఘాల జిల్లా నాయకుడు కర్రె భరత్ కుమార్, రిటైర్డ్ టీచర్ రాములు, మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర, వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలా నగర్ వెంచర్లో ప్రహారి గోడ కూల్చిన హైడ్రా అధికారులు



ప్రహారి గోడ కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 23) :** పోచారం మున్సిపాలిటీ కొర్రెముల పరిధిలోని ఏకశిలా నగర్ లే అవుట్లో నిర్మించిన ప్రహారి గోడను హైడ్రా అధికారులు సోమవారం ఉదయం కూల్చివేశారు. ఏకశిలా నగర్ వెంచర్ వివాధంలో అసోసియేషన్ సభ్యులు హైడ్రాను సంప్రదించగా వారు గత బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెంచర్ ను సందర్శించి అసోసియేషన్ సభ్యులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు వెంచర్ లోని కొంత భాగమైన సర్వే నంబర్ 740,741,742,లలో ఉన్న 7.16 ఎకరాల భూమి చుట్టు నిర్మించిన ప్రహారి గోడను జేసిబిల సహాయంతో కూల్చివేతలు చేశారు. దీనితో ఘట్‌కేసర్ ప్రాంతంలోకి హైడ్రా రంగప్రవేశం చేయడంతో అక్రమార్కుల గుండెలలో గుబులు మొదలైనట్లు అవుతుంది. ఏది ఏమైనప్పటికీ హైడ్రా కమిషనర్ రంగనాథ్ వారంలో ఇరువర్గాలతో విని న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటాను ప్లాట్ల యజమానులకు ఇచ్చిన హామి కొన్ని రోజులు ఉండడంతో గత దశబ్దాలుగా వివాదంలో నడుస్తున్న ఎకశిలా వెంచర్ బాధితులకు హైడ్రా న్యాయం చేస్తుందా, లేకా ప్లాట్ల యజమానులు యదావిధిగా పోరాటాలు చేసుకుంటూ వెళ్ళాల్సి వస్తుందా అనేది వేచి చూడాల్సిందే.

# విద్యతో సాధించలేనిది అంటూ ఏమీ లేదు :ఎమ్మెల్సీ సురభి వాణిదేవి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 23): సరస్వతీ కటాక్షం అయిన, విద్యతో సాధించలేనిది ఏమీ లేదని ఎంతో మంది మహిళలు నిరూపించారని ఎమ్మెల్సీ సురభి వాణిదేవి అన్నారు. ఆదివారం నాడు బడంగ్ పేట్ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బడంగ్ పేట్ వర్షిణి ఫంక్షన్ హాల్ లో జరిగిన బ్రాహ్మణ మహిళా ఆత్మీయ సమ్మేళనంలో బడంగ్ పేట్ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మంగు రాఘువరావు అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు... సమాజానికి వారధి లాంటి వాళ్లు మహిళలు అని, మహిళ విద్య నేరిస్తే, కుటుంబం, సమాజం ఆవిద్యను నేర్చుకుంటుందని, అది మహిళా శక్తి గొప్పతనం అని ఆమె అన్నారు. బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ మాట్లాడుతూ... నూతన వ్యవస్థను నిర్మించవలసిన బాధ్యత మహిళలపై ఉందని మహిళా శక్తిని చూపించి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, ఆకాంక్షించారు. బ్రాహ్మణ సమాజంపై కొన్ని కులాల వారు కులాంతర వివాహం పేరుతో బ్రాహ్మణ అబ్బాయిలు అమ్మాయిలపై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అందిపుచ్చుకోవాలని, స్వయం ఉపాధి పథకాలు ఎంచుకోవాలని కోరారు. బ్రాహ్మణ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీస్ నాయకులు బసవరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ... బి.వో. ఎస్ ఎస్ లో ఎవరు బాసులు లేరని అందరూ సేవకులే అని అన్నారు. బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు మాట్లాడుతూ... అమ్మవారికి మన కోరికలు చెబితే అది అయ్యవారికి చెబుతుందిని, ఆ విధంగా మహిళా దేవతలు సాంస్కృతి సాంప్రదాయ సిద్ధంగా పూజింపబడుతున్నారని అన్నారు.పేద బ్రాహ్మణుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి,పేద బ్రాహ్మణుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, దీనికోసం ఎంత వరకైనా పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. రుద్రవీణ పత్రికా సంపాదకులు ఉప్పల సుబ్రహ్మణ్యం అన్నారు.

★బ్రాహ్మణ మహిళా నూతన కార్యవర్గం.

ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన బడంగ్ పేట్ బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గాన్ని అధ్యక్షులు మంగు రాఘవరావు ప్రకటించారు.గౌరవాధ్యక్షురాలుగా ఆకెళ్ళ అనురాధ, అధ్యక్షురాలిగా సుధారాణి కృష్ణమరాజు, మైథిలి ఉపాధ్యక్షురాళ్ళుగా మందా రాజేశ్వరి, నవీన జ్యోతి, తుమ్మగోటి ఇందిరా, కార్యదర్శులుగాచౌద్రోజు శిరీష, రాంబట్ల పద్మావతి, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఇంగువ సావిత్రి, సంస్కృతిక కార్యదర్శిగా పావని, కార్యవర్గ సభ్యులుగా బొల్లా నిఖిల, వరలక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు వచ్చా సుధాకర్ శర్మ, బ్రాహ్మణ పెద్దలు దేవులపల్లి వాణి, గాయత్రీ కులకర్ణి, ప్రముఖ వ్యాఖ్యాత విరూపా, ప్రమోదు కొటార్, అర్పిత తదితరులు మాట్లాడారు. ఈ నేపథ్యంలో గత విద్యా సంవత్సరంలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.

## సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శిగా నర్రగిరి ఏకగ్రీవ ఎన్నిక



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 23) : సీపీఐ పార్టీ శంషాబాద్ మండల కార్యదర్శిగా సీపీఐ నాల్గవ మండల మహాసభలో సభ్యులు ఏకగ్రీవంగా శంషాబాద్ పట్టణానికి చెందిన నర్రగిరిని ఎన్నుకున్నట్లు మండల కార్యదర్శి నర్రగిరి తెలిపారు. గత నాలుగు ఐదు సంవత్సరాలుగా పార్టీలో నేను చేస్తున్న పోరాటాలు కార్యక్రమాలను చూసి నాపై ఎంతో నమ్మకం ఉంచి మరోసారి మండల కార్యదర్శిగా నాకు అవకాశం కల్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యకి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలుకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు భవిష్యత్తులో సీపీఐ ఉద్యమాన్ని గ్రామాలకు విస్తరించడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని ఇండ్లు లేని నిరుపేదలను చేరదీసి ప్రభుత్వ భూములలో గుడిసెలు వేయించి భూ పోరాటాలు నిర్వహిస్తామని నర్రగిరి ఈసందర్భంగా తెలిపారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి



గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 23) జనసంఘ్ వ్యవస్థాపకులు బీజేపీ సిద్ధాంతకార్త శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర పార్టీల పిలుపు మేరకు సోమవారం నార్సింగి మున్సిపాలిటీ లోని ప్రతి బుత్ పరిధిలలో చెట్లు నాటే కార్యక్రమానికి బిజెపి శ్రేణులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సంకట హరణ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు మెండే నాగేష్ మొక్కలు నాటి డా శ్యామ ప్రసాద్ ముఖార్జీ ఫోటో కు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతోపాటు ఆంజన్ కుమార్ ,దుద్దాల లక్ష్మీనారాయణ, చిక్కిరి బిక్షపతి యాదవ్, ఆదిత్య రెడ్డి, శివరాజ్, ప్రభాకర్, కృష్ణ, చెన్నయ్య, బ్రహ్మ చారి, జైపాల్ రెడ్డి శ్రీనివాస్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పట్ల ప్రభుత్వమే కాదు సమాజంలోని ప్రతి పౌరుడు బాధ్యత వహించాలి

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు - ముర్తుజగుడాలో కేఎంఆర్ ఫౌండేషన్ పుస్తకాల పంపిణీ
- పాఠశాలకు కొత్త రంగులతో కొత్త కళ తెచ్చిన కేఎంఆర్ ఫౌండేషన్... అభినందించిన ప్రధానోపాధ్యాయులు





మొయినాబాద్ మేజర్ న్యూస్( జూన్ 23 ) ప్రవేట్ విద్యాసంస్థలకు సమాజంలో లక్షలు పెట్టి తమ పిల్లలను చదువులు చదివిస్తున్నారు కానీ సొంత గ్రామంలో ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి సారించి ప్రభుత్వం పాటు గ్రామస్తులు కూడా బాధ్యతగా అన్ని సౌకర్యాలు కల్పించుకుంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే వారి పిల్లలను రూపాయి ఖర్చు లేకుండా చదువుకొని ప్రయోజకులవుతారని మూర్తుజ గూడ అప్పర్ ప్రైమర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పటేల్ శివకుమార్ అన్నారు సోమవారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజాగూడ గ్రామంలో కెఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది కెఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోనే గత వారం రోజుల క్రితం పాఠశాలకు కొత్త రంగులు వేసి గ్రామంలోనే పాఠశాలకు కొత్త కలర్ తెచ్చారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పటేల్ శివకుమార్ మాట్లాడుతూ ఈ ఖరీదైన కాలంలో బ్రతకడమే కష్టమైన రోజులివి అయినా అప్పులు చేసి మరి ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించి లక్షలు దారపోస్తున్నారన్నారు ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి విద్యార్థి పై కొన్ని వేల రూపాయలు ఖర్చు పెట్టి విద్యావంతులైన టీచర్లకు జీతాలు ఇస్తున్నారు అన్నారు ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తే ప్రభుత్వమిచ్చే ప్రతి రూపాయి వారి విద్య కొరకు ఉపయోగపడతాది అన్నారు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలపై దృష్టి సారిస్తే తమ గ్రామంలోని ప్రతి విద్యార్థికి ప్రవేట్ పాఠశాలకు వెళ్లకుండా విలువైన విద్య ఇక్కడే అందుతుందని అన్నారు మన గ్రామం మన పాఠశాల మన విద్యార్థులు అనే భావన ప్రతి ఒక్కరిలో కలగాలని ఆయన తెలిపారు ఈ కేఎంఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ముందుకొచ్చి మూర్తుజగూడ గ్రామంలో పాఠశాలకు పెయింటింగ్ వేసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసినందుకు ఆయన వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో కేఎంఆర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ సంతోష్ నందు ఆంజనేయులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యజ్ఞంలా మొక్కలు నాటే కార్యక్రమం

## జిల్లాలో లక్ష మొక్కలు నాటడమే లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం





చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 23) ః మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రధానమంత్రి యజ్ఞంలా చేపట్టారని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. జనసంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకుని తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్లలోని కేవీఆర్ గ్రౌండ్‌లో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్రమోడీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని యజ్ఞంలా చేపట్టారని, మానవళి ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రధానమంత్రి లక్ష్యమన్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున్న చేపట్టారన్నారు. దేశంలో 33శాతం చెట్లు, గుట్టలు ఉండాలని, ప్రస్తుతం 19శాతమే ఉన్నాయని చెప్పారు. జిల్లావ్యాప్తంగా లక్ష మొక్కలు, నియోజకవర్గంలో 25వేలు మొక్కలు, ప్రతి బూత్‌లో 50 మొక్కలు నాటడమే లక్ష్యమన్నారు. దేశ సంపద దేశ ప్రజలకే చెందాలనే ఉద్దేశ్యంతో మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలించిన రోజుల్లో దేశ సంపద నాశనమైందన్నారు. ఓట్ల కోసం 370అర్టికల్ తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్‌ది దుర్మార్గపు పాలన అని మండిపడ్డారు.కాంగ్రెస్ అధికార లక్ష్యంగా పనిచేసిందే తప్పా దేశ అభివృద్ధికి కృషి చేయాలేదన్నారు. మోడీ ప్రభుత్వం దేశాన్ని రక్షించేందుకు ఆర్టికల్ 370రద్దు చేసిందన్నారు. దేశ ఆర్థిక పరిస్థితిని 3వ స్థానానికి తీసుకొచ్చారన్నారు. దేశంలోని అందరికి ఆరోగ్యం, వైద్యం పేదరిక నిర్మూలన, ఇండ్లు ఉండాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పనిచేస్తున్నారన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే దేశ సంపద పెరుగుతుందనే లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ భూములు అమ్మారని, అదే పనిని రేవంత్ ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రభుత్వాని నడపడం చేతగాకపోతే దిగిపోవాలని, ప్రజలు పాలించే ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారని తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రభుత్వాన్ని నడిపే ఆలోచన ఉండాలని సూచించారు. రేవంత్ కుటుంబం ఒక పక్కా మంత్రులు మరోపక్క ఖజానాను ఖాళీ చేస్తున్నారని మండిపడ్డారు.శాఖల మాదిరిగా దోచుకునేందుకు ప్రాంతాలను పంచుకున్నారని ధ్వజమెత్తారు. మంత్రులు పాలనమర్చి సంపద మీద దృష్టి పెట్టారని చెప్పారు.నగరంలో ఉన్న గోశాలను మొయినాబాద్‌కు తరలించి విలువైన భూములను అమ్మేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు. అనంతరం చేవెళ్ల గ్రామానికి చెందిన పల్గుట్ట బాలయ్య మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో బీజేపీ యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ఎండోమెంట్ ధార్మిక శాఖ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకట్‌రాంరెడ్డి, సీనియర్ నాయకులు విఠల్‌రెడ్డి, కుంచం శ్రీనివాస్, నాయకులు ఆశోక్, కృష్ణమోహన్, మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మధుకర్, జయసింహరెడ్డి తదితరులు ఉన్నారు.

# జాప్యం లేకుండా ధరకాస్తులు పరిష్కరించండి

**అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ▸▸ ఆన్‌లైన్‌లో వెంట వెంటనే వివరాలు నమోదు చేయాలని అధికారులకు ఆదేశం**


ప్రజావాణి ఫిర్యాదులపై సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 23):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును జాప్యం లేకుండా పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో తమ సమస్యల పరిష్కారార్థం వస్తున్నారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్ మొత్తం 117 దరఖాస్తులు స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ "దరఖాస్తుల పరిశీలనలో ఏ మాత్రం ఆలస్యం చేయకూడదు. తిరస్కరించే దరఖాస్తులపై బాధ్యతగా వివరణ ఇవ్వాలి. అన్ని దరఖాస్తుల పరిష్కార స్థితిని ఆన్‌లైన్‌లో వెంట వెంటనే నమోదు చేయాలి" అని అన్నారు.


ప్రజల నుంచి ధరకాస్తులు స్వీకరిస్తున్న అధికారులు


ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి సమస్యను చట్టబద్ధంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ఇస్మాయిల్ ఖాన్ గూడ, యంనంపేట్ గ్రామాలకు కృష్ణ జలాలు విడుదల చేయాలని ప్రజావాణిలో పిర్యాదు


అడిషనల్ కలెక్టర్‌కు పిర్యాదు చేస్తున్న రాజేష్ కుమార్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 23) : ఇస్మాయిల్ ఖాన్ గూడ, యంనంపేట్ గ్రామాలకు కృష్ణ జలాలు విడుదల చేయాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ కార్యలయం లోని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మీసాల రాజేష్ కుమార్, నాయకులు చక్రపాణి యాదవ్ లు సోమవారం పిర్యాదు చేశారు. యంనంపేట్‌కు ఇరు ప్రక్కల కలుషితమైన వాగులు ప్రవహిస్తుండడంతో భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు వ్యాదుల భారిన పడుతున్నారని, కృష్ణ జలాలకు ట్యాంక్లు, పైపులైన్లు ఉన్నా నీళ్ళు విడుదల చేయడం లేదని పిర్యాదులో పేర్కొన్నారు. పరిస్థితులకు దృష్టిలో పెట్టుకొని రెండు గ్రామాల ప్రజలకు కృష్ణ జలాలు విడుదల చేయాలని ఎంత మంది అధికారులకు పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని, ఇప్పటికైన స్పందించి రెండు గ్రామాలకు కృష్ణ జలాలు విడుదల చేయాలని కోరారు.

## ఎమ్మార్పీఎస్ బలోపేతమే లక్ష్యంగా నూతన కమిటీ

### యాలాల్ ఇంచార్జ్ మెట్లీ సూర్యప్రకాష్ మాదిగ



యాలల మేజర్ న్యూస్:(జూన్ 23)మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మాదిగ యువకులతో కుల పెద్దలతో మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మాదిగ జాతి అని చెప్పుకోవడానికి సిగ్గుపడే ఆ రోజులలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ పేరు పక్కన మాదిగ అని పెట్టుకున్న తర్వాతే మనం అందరం కూడా పెట్టుకున్నాం మంద కృష్ణ అన్న పోరాట ఫలితమే ఏబిసిడి వర్గీకరణ లక్ష్యం ఎమ్మార్పీఎస్ విజయోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షుడు పల్లె గోపాల్ మాదిగ అధికార ప్రతినిధి పల్లె మల్లేష్ మాదిగ ఉపాధ్యక్షులు జోగు శ్రీనివాస్ మాదిగ ఉపాధ్యక్షులు పెండెల శ్రీనివాస్ మాదిగ నరేందర్ మాదిగ వెంకటప్ప మాదిగ కాశప్ప మాదిగ మానెప్ప మాదిగ బోనప్ప మాదిగ నరసప్ప మాదిగ శేఖర్ మాదిగ ప్రవీణ్ మాదిగ లాలప్ప మాదిగ అనిల్ మాదిగ రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు,

# సాకలు ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ చేసిన రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపి



**దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 23):** మండల కేంద్రంలో సాకాలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ చేశారు. ముందుగా చాకాలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రజక సంఘం ఆధ్వర్యంలో అక్కడినుండి వెంకటేశ్వర టెంపుల్ దగ్గర వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మినీ ట్యాంక్ బండ్ పార్క్ లో చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భూమికోసం భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం దొరలపై పోరాడిన దిశాలి భారతదేశ చరిత్రలోనే ఒక గుర్తింపు పొందిన వీర వనిత సాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. కొడంగల్ నియోజకవర్గం లో మొట్ట మొదటి సాకాలి ఐలమ్మ విగ్రహం సెప్టెంబర్ 26న



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీద ప్రారంభించే విదంగా అందరు కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉప అధ్యక్షులు మీదిగేరి వెంకటప్ప, గ్రామ అధ్యక్షులు వెంకటయ్య, వెంకటేష్, మహిపాల్, చెల్లాపూర్ శ్రీనివాస్, భీమప్ప, హరినారయణ జిల్లా ఉపాధ్యక్షులు బాలప్ప, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, జిల్లా యూత్ అధ్యక్షులు వెంకటేష్, కొడంగల్ మండల కన్వీనర్ మోహన్, కొడంగల్ మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, సాయమ్మ, గడ్డమీద కృష్ణ అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం...

### ఏఎంసీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్


ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్23):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంతో గూడు లేని నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం అవుతుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. మూడు చింతలపల్లి పురపాలక సంఘం నాగిశెట్టిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామిడి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోమ్మలపల్లి నర్సింలు యాదవ్ తో కలసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృపాకర్ రెడ్డి, నాయకులు బాల నరసింహ, గోవర్ధన్ రెడ్డి, బాలకృష్ణ, రాజు, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2 వేల మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ


నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న చైర్మన్ ప్రతాప్ రెడ్డి

కీసర,మేజర్ న్యూస్ (జూన్, 23): శ్రీ భవాని నాగలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున నాగారం, రాంపల్లి పరిధిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు మరియు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమంలో సుమారుగా 2 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 6 నోట్ బుక్స్ అందజేశారు. గత మూడేళ్లుగా ఈ పంపిణీ కార్యక్రమం నిరంత రంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు కే.

**భవాని నాగలింగేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సేవా కార్యక్రమం**

నాగేశ్వరరావు, బలవంతరావు, సూర్యశేఖర్ రెడ్డి, నర్సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, అరవింద్ మాస్టర్, ఉపాధ్యాయ బృందం హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ – "విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి తోడ్పడే సంకల్పంతో మేము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నాం. ఇది మా సామాజిక బాధ్యతలో భాగం. గత 3 సంవత్సరాలుగా నిరంత రం ఈ సేవా కార్యక్రమాన్ని కొనసా గిస్తున్నాం" అని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.





# రైతులతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖాముఖీ...

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 23):**వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా..నేడు సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఒక పండుగలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రైతు వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

ఇందుకు నోడల్ అధికారులు గా మండల స్థాయి అధికారులు నియమించి రైతు వేదికల వద్దకు ప్రజాప్రతినిధులు రైతులు చేరుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... జిల్లాలో సోమవారం వరకు 2,62,669 మంది రైతులకు 7 ఎకరాల వరకు రూ.318.45 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.అదే విదంగా కోడంగల్ నియోజక వర్గానికి సంబంధించి 53,765 రైతులకు రూ .68.4 కోట్ల రూపాయలు 7 ఎకరాలకు వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని, మిగతా రైతులకు రెండు రోజులలో జమ చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించే కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా నుండి 5 బస్సులు ఏర్పాటు చేయడము జరిగిందని, వికారాబాద్ నుండి 2



బస్సులు, తాండూర్ 1, పరిగి- 1, కోడంగల్ -1 చొప్పున మొత్తం 5 బస్సులకు 250 మంది రైతులను తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేయడము జరిగిందని ఆయన తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలి...

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- ప్రజావాణికి 146 దరఖాస్తులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 23): ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారి నుండి ప్రజావాణిలో 146 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా అధికారులు అందరు సమయ పాలన పాటించాలని, జిల్లా కార్యాలయములో మరియు మండల కేంద్రాలలో బయోమెట్రిక్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తును పూర్తి స్థాయి లో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో 146 దరఖాస్తులు రాగా అందులో హౌసింగ్ శాఖ ,ఇందిరమ్మ ఇండ్లు ,పెన్షన్లు



కలెక్టరేట్ సెక్షన్లు , రెవిన్యూ , ఇతర శాఖలకు సంబంధించిన ప్రజా ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి,వికారాబాద్ ఆర్ డి ఓ వసుచంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి మార్గంలో నడుచుకోవాలి

## – షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ

కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 23): విద్యార్థులు మంచి మార్గంలో నడిచి భవిష్యత్తును తీర్చిదిద్దుకుని ఉన్నత శిఖిరాలకు చేరుకోవాలని షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ సూచించారు. కేశంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం సీఐ నరహరి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాలని యంత్రణపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఏసీపీ పాల్గొని మాట్లాడారు. సమాజంలో జరిగే నే రాలను అరికట్టేందుకు పోలీసులకు ప్రతిపౌరుడు సహకరించాలని, సమాజం బాగు కోసం అందరు




కేశంపేట ఉన్నత పాఠశాలలో సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ లక్ష్మీనారాయణ



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

కృషి చేయాలన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు ఎప్పుడికప్పుడు గమనిస్తుండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు ఎక్కడ అవాంచనీయ సంఘటనలు, నేరాలు జరిగిన ప్రతి పౌరుడు తన భాధ్యతగా పోలీసులకు సమాచారం అందజేసి సహకరించాలని సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా సూచనలు చేశారు. అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పాఠశాల ఆవరణలో ఏసీపీ పోలీసులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యతకు బీజేపీ పనిచేస్తుంది

## బీజేపీ నాయకులు అందెల శ్రీరాములు యాదవ్



పెండ్యాలలో మొక్కలు నాటుతున్న నాయకులు అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్23):** దేశంలో సమగ్రత,సమైక్యత కోసం బీజేపీ పార్టీ పనిచేస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ తెలిపారు.సోమవారం మండలంలోని పెండ్యాలతో పాటు 34 బూత్‌లలో డా,శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ సందర్భ ంగా బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు టి యాధిష్ ఆధ్వర్య ంలో మొక్కలు నాటారు. అనంతరం శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమా ల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలో మొత్తం 2500 మొక్క లను నాటారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మాజీ సర్పంచ్ అయిల్ల యాదయ్యగౌడ్,సీనియర్ నాయకులు జే శ్రీధర్ రెడ్డి బూత్ కమిటీ అధ్యక్షులు డి నర్సింహ్మా,కె స్వామయ్య, బాలకృష్ణ, దుల్లా శేఖర్, కుమార్ గౌడ్, దుల్లా శ్రీని వాస్, రవీందర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి ,మోహన్, దర్శన్ పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జి వర్ధంతి...



**మణికొండ మేజర్‌న్యూస్ (జూన్23)ః** డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జి వర్థంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని మల్లన్న స్వామి టెంపుల్ వద్ద బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర సెక్రటరీ ఆకుల విజయ, మున్సిపల్ మాజీ వైస్ ప్రసిడెంట్ నరేందర్‌రెడ్డి, రాష్ట్ర సెక్రటరీ ఆకుల విజయ, మణికొండ మున్సిపల్ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి ఆద్వర్యంలో బలిదాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటే దేశం, ఒకటే జెండా, ఒక దేశం రెండు జెండాలు, ఇద్దరు అధ్యక్షులు ఉండకూడదని ఆర్టికల్ 370 రద్దు అనే లక్ష్యంతో పోరాడిన వ్యక్తి అని ఆయన ఆశయాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కో అప్షన్ మెంబర్ జె.లక్ష్మి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత అప్పల, రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ ఇందిరా, మాజీ ఎంపి.టీ.సి రాఘవరె డ్డి, రాష్ట్ర ప్రోటోకాల్ ఇంచార్జి పిసరి శ్రీనివాస్, బి. శివకుమార్, పాకనాటి సత్యనారాయణ, జి.వినోద్, బి. శివకుమార్, ఈ. వెంకట్‌రెడ్డి, వెంకటేశ్, ఆంజనేయులు, ఆనంద్‌రావు, మధు ఓర్స్, మహేష్ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9652717123, 9948093110
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# శామీర్ పేట ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక...

## అధ్యక్షులుగా క్యాతం రవి



నూతన కమిటీతో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు క్యాతం రవి

**శామీర్ పేట, మేజర్ న్యూస్(జూన్ 23)**
శామీర్ పేట ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తుంకుంట మున్సిపాలిటీ లోని మొగుళ్ళ వెంకట్ రెడ్డి గార్డెన్స్‌లో సీనియర్ జర్నలిస్ట్ దేశం కృష్ణ అధ్యక్షతన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా క్యాతం రవి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు...... మీ యొక్క సలహాల ద్వారా ప్రతినిత్యం అందుబాటులో అందరికీ ఉండి ప్రెస్ క్లబ్‌ను ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా క్యాతం రవి ( ప్రజా పక్షం ), ఉపాధ్యక్షులుగా సింగం పవన్ కుమార్ ( నవతెలంగాణ ), మంచాల శేఖర్ ( భావన న్యూస్ ), ప్రధాన కార్యదర్శిగా బత్తుల ప్రభాకర్ ( జనం సాక్షి ), సంయుక్త కార్యదర్శిగా బందెల ప్రభాకర్ ( TGN ఛానల్ ), కోశాధికారిగా గిరి ప్రసాద్ ( ఆంధ్రప్రభ ), కార్యవర్గ సభ్యులుగా బూడిద రవీందర్ గౌడ్ ( ప్రజా జ్యోతి ), వి. విశ్వనాథం ( గరుడ వార్త ), టేకుల మధుసూదన్ రెడ్డి ( ప్రజా కలం ), కందుల శ్రావణ్ కుమార్ ( సూర్య దిశ ), ఎర్ర శ్రీహరి ( ప్రజా ప్రతిభ ), ముఖ్య సలహాదారులుగా దేశం కృష్ణ ( వార్త ), వి. నరసింహారావు ( ఆంధ్రజ్యోతి ), బండి శ్రీరాములు (ఈనాడు ), ఎస్. వెంకట్ రెడ్డి ( మన తెలంగాణ ), బి. శ్రీకాంత్ ( నమస్తే తెలంగాణ ), ఆర్ భూపాల్ ( సాక్షి ), ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావాలను పెంపొందించుకోవాలి

▸▸ రాకంచెర్ల పీఠాధిపతి వెంకటా దాసు

▸▸ ఆధ్యాత్మికవేత భాస్కర్ యోగి



అతిథులను శాలువాలతో సన్మానిస్తున్న భక్తబృందం

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 23):ప్రతి ఒక్కరూ భక్తి భావాలను పెంపొందించుకోవాలని రాకంచర్ల పీఠాధిపతి వెంకటాదాసు, ఆధ్యాత్మికవేత్తభాస్కర్ యోగి అన్నారు. ఆదివారం ద్వాదశి పురస్కరించుకొని మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో హనుమాన్ టెంపుల్ శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ నాట్య భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా పరిధి వివిధ గ్రామాల నుండి భజన భక్తులు పాల్గొని. భజన ఆచరించారు. అనంతరం అతిథిలకు శాలువులతో సన్మానించారు. ఈ కార్యక్రమ దాత గోల్ల సత్యనారాయణ, భజన మండలి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, పీరంపల్లి భజన మండలి అధ్యక్షులు పోలేపల్లి రాములు, ఆయా గ్రామాల భజన మండల అధ్యక్షులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం...

▸▸ హంసా హెూమియోపతి నెట్వర్క్ క్లినిక్ సౌజన్యంతో ఉచిత మందుల పంపిణి ▸▸ పంచవటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిరాం నాయక్

**మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్ 23**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ పంచవటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో పంచవటి కాలనీ పార్కు స్థలంలో హంసా హెూమియోపతి నెట్వర్క్ క్లినిక్ సౌజన్యంతో అనుభవజ్ఞులైన హెూమియోపతి వైద్యులతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పంచవటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిరాం నాయక్, ప్రధాన కార్యదర్శి డి. ఆంజనేయులు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, ముఖ్య సలహాదారులు మాచెర్ల ఆంజనేయులు, డి. భాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు నరసింహా, రాజు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సేవకే నా జీవితం అంకితం....** ప్రజా సేవకే నా జీవితం అంకితమని పంచవటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిరాం నాయక్ అన్నారు.కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, అభివృద్ధిలో ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడంతోపాటుగా ప్రజాభీష్టం మేరకే పని చేస్తానని అన్నారు.



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న కాలనీ అధ్యక్షుడు మణిరాం నాయక్

# బీదర్ శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్



బీదర్ ఆలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 23):**
కర్ణాటక రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బీదర్ శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని సోమవారం కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులంతా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవు

## దోమ ఎస్ఐ ఆనంద్ కుమార్

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 23): అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే తప్పనిసరిగా కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ ఆనంద్ కుమార్ అన్నారు. సోమవారం దోమ మండల కేంద్రంలోని అనుబంధ గ్రామమైన ఉదన్ రావు పల్లికి చెందిన తొమ్మిది మంది రైతులు అక్రమంగా పాలేపల్లి-ఉదన్ రావు పల్లి వాగులో నుంచి ట్రాక్టర్ల సహాయంతో ఇసుకను తీసుకువచ్చి పోలాల దగ్గర డంపులుగా నిల్వ చేసుకున్నారన్న సమాచారం అందిందన్నారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులతో వెళ్లి తనిఖీ చేయగా డంపులు కనిపియడంతో సీజ్ చేశామన్నారు. మంగళవారం తహసీల్దార్ గోవిందమ్మ వద్ద ఆట్టి రైతులను బైండోవర్ చేయించి ఫెనాల్టీ విధిస్తామన్నారు. సీజ్ చేసిన ఇసుకను తహసీల్దార్ ఆధ్వర్యంలో బహిరంగా వేలం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమంగా ఇసుకను తరలించిన, డంపులు చేసుకున్న కేసులు నమోదు



చేస్తామని హెచ్చరించారు. ఇసుక అవసరమున్న రైతులు తహసీల్దార్ వద్ద అనుమతులు తీసుకొని ట్రాక్టర్ల సహాయంతో కొట్టుకోవాలన్నారు. అనుమతులు లేకుండా తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుదర్శన్, హెడ్ కానిస్టేబుల్ నర్సింహులు, తదరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కల తొలగించిన రవీందర్ రెడ్డి(ఆర్ ఆర్ ఆర్)...




నవాబు పేట్ ,మేజర్ న్యూస్ (జూన్ 23):మండల కేంద్రంలోని టీఎస్ ఆదర్శ పాఠశాల ప్రాంగణం పిచ్చి మొక్కలతో పాములు తేళ్లకు ఆవాసం గా మారిన విషయాము తన దృష్టికి వచ్చిన వెంటనే జె.సి.బి సహాయంతో పుల్ మామిడి గ్రామానికి చెందిన రత్నమోల్ల రవీందర్ రెడ్డి (ఆర్ ఆర్ ఆర్) పాఠశాల ప్రాంగణాన్ని పిచ్చి మొక్కలను తొలగించి విద్యార్థులకు విషపురుగుల నుండి దోమల నుండి పందులను తొలగించాలని సదుద్దేశంతో సొంత ఖర్చులతో బాగు చేయించారు. ఈ మొక్కలు తొలగిస్తుండగా పాములు తేళ్లు బయటపడ్డాయని సమాజానికి సేవ చేస్తున్న రవీందర్ రెడ్డిని మండల ప్రజలు విద్యార్థిని తల్లిదండ్రులు టీచర్లు అభినందించారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి: మొక్కలు నాటిన బిజెపి నాయకులు



మొక్కలు నాటుతున్న బీజేపీ నేతలు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 23): జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి పురస్కరించుకుని బలిదాన్ దివాస్ లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ ఘనపూర్ వెంకటయ్య గౌడ్, దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి చౌహన్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట్రామి రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహి పాల్ ముదిరాజ్ మాట్లాడుతూ... డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అఖండ భారతావని కోసం ప్రాణాల ర్పించిన భరతమాత ముద్దుబిడ్డ అని అన్నారు. జాతీయ ఐక్యత, దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన మహానేత, విద్యావేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సందని బిచ్చయ్య, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు చలివేంద్ర మహేష్, దళిత మోర్చా మండల నాయకులు బెందురు ఆంజనేయులు, మండల కోశాధికారి కాటనపల్లి ప్రవీణ్, మిద్దె హనుమంతు, ప్రశాంత్, బాయికాడి వెంకటేష్, శివ, సంతోష్ మరియు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్





కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 23): కొత్తూర్ మండల కేంద్రంలో సోమవారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షులు అముడాపురం రణధీర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రణధీర్‌గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటి పరిధిలోని 27 ,28 ,29వ బూతులలో, కొత్తూరు తాండ 31వ బూత్, తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ 25,తిమ్మాపూర్ 26వ బూతులలో వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రణధీర్‌గౌడ్ మాట్లాడుతూ భారతీయ జన సంఘ్‌ను స్థాపించి అఖండ భారతమే ఆదర్శంగా దేశ ప్రజల సంఘటితమే సిద్ధాంతంగా పనిచేసిన వ్యక్తి శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగా అని నినదించిన ధైర్యశాలి ఆయన రణధీర్‌గౌడ్ పేర్కొన్నారు.. జాతీయ భావజాల నిర్మాణమే పరమావధిగా తన జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన శ్యాంప్రసాద్ ముఖర్జీకి ప్రజలందరి తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహబూబ్‌నగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ అమడపురం నర్సింహ్మాగౌడ్, కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి మాజీ అధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాచారి, నాయకులు పిట్టల శేఖర్ గౌడ్, బొడ్డు జగన్ ,కోస్గి మల్లేష్ ,ఏనుగు విజయభాస్కర్ రెడ్డి, నాగని సురేందర్ ,అరవింద్ ,శివకుమార్ ,సందీప్ సింగ్, వడ్ల ప్రభాకర్ ,సురేష్ గౌడ్ ,సతీష్, రాజు నాయక్ , రాబిన్ సింగ్ ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత కోసం పని చేసిన మహోన్నత వ్యక్తి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

## బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి




కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 23): జాతీయ సమైక్యత కోసం పట్టుదలతో పనిచేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర కిసాన్‌మోర్చ ప్రధాన కార్యదర్శి బస్వ పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డిలు అన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ఏక్ దేశ్‌మే దో ప్రధాన్, దో నిశాన్, దో విధాన్ నహీ చలేగా నహి చలేగా అంటూ,, ఆర్టికల్ 370ని రద్దు కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహించారని తెలిపారు. నేడు ప్రధానమంత్రి నరేంద్రమోడి 370 ఆర్టికల్‌ను రద్దు చేశారని గుర్తు చేశారని, జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో నాయకులు పల్లె కృష్ణ గౌడ్, తేరేటి లక్ష్మణ్,జిట్ట రాజేందర్‌రెడ్డి, సాధ మల్లారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, పున్న భిక్షపతి, దేశం సత్తిరెడ్డి, బక్క మల్లేష్, గౌర ప్రభాకర్, నల్లబోలు నర్సింహారెడ్డి, గంగుల కృష్ణారెడ్డి, సురసాని భూమిరెడ్డి, సోమరాజు వెంకటేష్, ఆగిరెడ్డి, రవీందర్ ముదిరాజ్, నర్సింహ, చిలుకల రఘునందన్, అనిల్, రామకృష్ణ, గణేష్, బాలేష్, మల్లేష్, చెన్నయ్య, బాస్కర్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో దూసుకుపోతున్న తుమ్మల నర్సింహ్మా

- ప్రజాసమస్యల పరిష్కారానికి సొంత నిధులు వెచ్చిస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలుస్తున్న నేత
- స్థానిక ఎన్నికలబరిలో నిలిస్తే ఆయనకే మా ఫుల్ సపోర్ట్ అంటున్న అంతిరెడ్డిగూడ నూతన జి.పి ప్రజలు
- ఉన్నంతలో పరులకు సేవాచేయాలన్న తలంపుతో గ్రామస్థులకు అండగా ఉంటున్నా : తుమ్మల నర్సింహ్మా



నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 23): పక్కింటోళ్ళకు సమస్య వస్తే పట్టించుకోనివారున్న ఈ రోజుల్లో లక్షల రూపాయల సొంత నిధులతో ప్రజల ఇబ్బందులను దూరం చేస్తూ సేవా కార్యక్రమాలలో దూసుకెళ్తున్న నందిగామ మండలం అంతిరెడ్డిగూడ నూతన గ్రామపంచాయతికి చెందిన తుమ్మల నర్సింహ్మాకు స్థానికులు జేజేలు పలుకుతున్నారు. పార్టీలు, సంఘాలు, రాజకీయాలకు అతీతంగా ప్రజాహితమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నర్సింహ్మా రాబోవు స్థానిక ఎన్నికల బరిలో నిలిస్తే మా ఫుల్ సపోర్ట్ ఆయనకే అంటున్నారు అంతిరెడ్డిగూడ గ్రామపంచాతి ప్రజానీకం. ఈ సందర్భంగా తుమ్మల నర్సింహ్మాను సోమవారం మేజర్‌న్యూస్ పలుకరించగా ఉన్నంతలో పరులకు తోడ్పాటునిచ్చి సేవ చేయాలన్న తలంపుతో నిస్వార్ధంగా సొంత నిధులు వెచ్చించి ప్రజలకు అవసరమైన వనరులు కల్పించడంతో పాటు సమస్యల దూరానికి పాటుపడుతున్నట్లు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో అవకాశం వస్తే ప్రజల అభిష్టం మేరకు మసులుకుంటానని తెలిపారు.

# యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 23):యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కలిముజ్జి దేవి కుమార్తె కలిముజ్జి సురేఖ వెంకటదుర్గ(24) గత నాలుగు సంవత్సరాలుగా తుక్కుగూడ లోని నార్త్ స్టార్ ఎయిర్పోర్ట్ బోల్యార్డ్ లో ఉన్న విల్లా నెంబర్ 68లో ఉంటూ, ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంది. ఈనెల 23న ఉదయం 5:30 గంటల నుండి తన కుమార్తె కలిముజ్జి సురేఖ వెంకట దుర్గా ఇంట్లో కనిపించలేదు. ఆమె కుమార్తె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ప్రయోజనం లేకపోయింది. అయితే తన కుమార్తెను శివ అనే వ్యక్తి తీసుక వెళ్లి ఉండవచ్చుని అనుమాన వ్యక్తం చేస్తూ, కలిముజ్జి దేవి పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఉపాధ్యాయుల సొంత ఖర్చులతో విద్యార్థులకు టీవీ, బ్యాగ్‌లు

## అభినందించిన ఎంఈవో నర్సింహ



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 23): ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో 40 వేల రూపాయల విలువగల టీవీ, బ్యాగ్‌లు, పెన్నులు, పెన్సిల్ విద్యార్థులకు అందించారు. కందుకూరు మండలంలోని దాసర్లపల్లి తండా పాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భిక్షపతి, ఉపాధ్యాయులు మధుకర్‌లు నేడు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందించాలనే దృఢ సంకల్పంతో విద్యార్థులకు తమ సహకారం అందించాలని నిశ్చయించుకున్నారు. దీనిలో భాగంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈవో నర్సింహ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కవితలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ...పేద, బడగు బలహీన వర్గాల విద్యార్థులకు పాఠశాలలో పని చేస్తున్నటువంటి ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో విద్యార్థులు సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని, వారికి మండల విద్యాశాఖ తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. మండలంలో ఇటువంటి ఉపాధ్యాయులు దొరకడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు భిక్షపతి మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కోసం ఎటువంటి సహాయం చేయడానికి ముందుటానని అన్నారు. వారు ఉన్నత విద్యను అభ్యసించాలన్నదే నా కోరిక ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, అంగన్వాడీ టీచర్, విద్యార్థులు,తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి ప్రజాప్రభుత్వం కాంగ్రెస్

- 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాల్లోకి జమచేసిన ప్రభుత్వం
- పార్టీ శ్రేణులంతా రైతుభరోసా సంబరాలను విజయవంతం చేయాలి : పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 23): ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని పిసిసి సభ్యులు, మైసిగండి మాజీ ఎంపిటిసి ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రైతు భరోసా నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం అన్ని మండలాల్లో రైతు భరోసా సంబరాలను విజయవంతం చేసేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషిచేయాలని ఆయన కోరారు. ఈ మేరకు సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ పిలుపు మేరకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సన్నద్ధమై రైతులతో కలిసి పండుగల నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేసి, 1కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేలు ఇవ్వగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎకారకు రూ. 12 వేల చొప్పున ప్రతి రైతుకు రైతు భరోసా అందించి 100 శాతం రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో పాటు, మంత్రి వర్గ సభ్యులకు శ్రీనివాస్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతా భావంతో ఉండాలి...

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంతోషి....



**పరిగి. మేజర్ న్యూస్ (జూన్ 23).**
మహిళలు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతా భావంతో ఉండాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంతోషి అన్నారు. సోమవారం పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే టిఆర్ఆర్ నివాసంలో పరిగి నియోజకవర్గ స్థాయి మహిళా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు....కాంగ్రెస్ పార్టీ మహిళలను కోటీశ్వరుని చేయాలని లక్ష్యంతో ఎన్నో పథకాలను ఇస్తుందని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలను పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇందిరమ్మ ఇల్లు మరియు తదితర అభివృద్ధి పథకాలు అందిస్తున్నామని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మహిళలు రాజకీయాల్లోకి రావాలని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు సురేఖ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రజిత రెడ్డి, ఉమా దేవి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు...

### కమిషనర్ చంద్రశేఖర్

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్23)**
అర్హులైన గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు దశలవారీగా కేటాయించడం జరుగుతుంది అలియాబాద్ పురపాలక సంఘం కమిషనర్ చంద్రశేఖర్ అన్నారు.సోమవారం పురపాలక సంఘం కేంద్రంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన కమిషనర్ చంద్రశేఖర్.
**ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ......**
పురపాలక సంఘం పరిధిలోని అన్ని గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి, నాయకులు గాదె వెంకటేష్, బండి రాం రెడ్డి, మాజీ వార్డు సభ్యులు లింగం, లబ్ధిదారులు, గ్రామస్తులు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కమిషనర్ చంద్రశేఖర్

### పార్కు స్థలం కబ్జాచేసి నిర్మాణాలు చేపడుతున్న వారిపై

# చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు పిర్యాదు

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 23) :**
పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సత్యసాయి నగర్ కాలనీలోని పబ్లిక్ పార్కు స్థలం కబ్జాచేసి నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకొని పార్కు స్థలాని కాపాడాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ లు సోమవారం కమిషనర్ వీరారెడ్డికి పిర్యాదు చేశారు. అన్నోజిగూడ సత్యసాయి నగర్ కాలనీ సర్వే నంబర్ 44 పార్కు, 45లలో నాలుగు కోట్ల విలువ చేసే 875 చదరపు గజాల స్థలంను కొంత మంది కబ్జాచేసి నిర్మాణాలు చేపడుతున్నారని, కబ్జాదారులపై చర్యలు తీసుకొని పార్కు స్థలం కాపాడాలని కోరారు. గతంలో పార్కు స్థలం కాపాడాలని అధికారుల దృష్టికి తీసుకవచ్చిన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.



కమిషనర్‌కు పిర్యాదు చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ గౌడ్‌లు.



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 23):** ఘట్‌కేసర్ లోని నారాయణ గార్డెన్‌లో సోమవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమానికి మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ తో కలిసి 75 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# మదర్ తెరిసాలో దివిస్ ల్యాబ్స్

### ▸ హెక్సా వెల్ కంపెనీల క్యాంపస్ డ్రైవ్
### 53 మంది ఫార్మా విద్యార్థులు ఎంపిక



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 23):**
ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని మదర్ తెరిసా కళాశాలలో సోమవారం దివిస్ ల్యాబ్స్- హెక్సా వెల్ కంపెనీలు సంయుక్తంగా క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. వివిధ కళాశాలలకు చెందిన బి- ఎం ఫార్మసీ 155 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రాథమిక వ్రాత పరీక్ష, సాంకేతిక, వ్యక్తిత్వ పరీక్షల్లో అభ్యర్థులను పరిశీలించి ఎంపికైన 53 మందిని వారి సంస్థలలో వివిధ విభాగాలలో ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులను మదర్ తెరిసా కళాశాల చైర్మన్ ఫణి ప్రసాద్ రావు, కార్యదర్శి పి సోమశేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా కళాశాల ఫార్మసీ విభాగం ప్రిన్సిపల్ డాక్టర్ పి. అరవింద రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి. రామచందర్, హెచ్ఓడి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





### మానవ హక్కుల కమిటీ నల్గొండ జిల్లా చైర్మన్‌గా వట్టికూటి లక్ష్మణ్ గౌడ్

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జాతీయ మానవ హక్కుల కమిటీ నల్లగొండ జిల్లా చైర్మన్‌గా నడిగూడెం కు చెందిన వట్టికూటి లక్ష్మణ్ గౌడ్ ను నియమిస్తూ సోమవారము ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, రాష్ట్ర చైర్మన్ బద్దిబడిగ శ్రీనివాస్ రెడ్డి లు లక్ష్మణ్ గౌడ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మానవ హక్కుల సంఘాన్ని బలోపేతం చేస్తామని కమిటీలను ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. తనను నియమించిన రాష్ట్ర, జాతీయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం ప్రకటించారు.

## గొప్ప దేశభక్తుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశ ఐక్యత కోసం జీవితాన్ని అర్పించిన గొప్ప దేశభక్తుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ అన్నారు. ఈ మేరకు సోమవారం శ్యాంప్రసాద్ ముఖర్జీ 70వ బలిదాన్ దివాస్ సందర్భంగా గన్ ఫౌండ్రీ డివిజన్లోని ఇస్సామియా బజార్, గన్ ఫౌండ్రీ, కందస్వామి లైన్, రామ్ కోటి ప్రాంతాలలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాశ్మీర్ ను భారత్ లో అంతర్భాగంగా చూడాలని ఆకాంక్షించిన గొప్ప నాయకుడు ముఖర్జీ అన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేయాలని బలంగా ఆకాంక్షించాడని తెలిపారు. భారతదేశ ఏకత్వానికి కట్టుబడి ఉన్న నాయకుడు ముఖర్జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ జిల్లా మాజీ అధ్యక్షులు పాండు యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓ ప్రకాష్, శ్రీకాంత్, రాకేష్ ,వివేక్ ,సంజయ్ గణాటి, అజయ్ తుల్జన్, సురేందర్ శర్మ, దీపక్, నితిన్ జైస్వాల్ ,నిర్మల్, శ్యామ్ నాయుడు, అపర్ణ తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ నర్ల భిక్షపతి ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ
- నమ్మిన సిద్ధాంతం కొరకు కడవరకు జీవించిన గొప్ప వ్యక్తి నర్ల భిక్షపతి
- సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- అస్మత్‌గ్రామంలో కామ్రేడ్ నర్ల భిక్షపతి సంతాప సభ






మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 23) : ప్రజా సమస్యలపై సమరశీల పోరాటం చేయడమే కామ్రేడ్ నర్ల భిక్షపతికి మనమిచ్చే నివాళి అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. మండలంలోని అస్మత్‌పూర్ గ్రామంలో ఆదివారం రాత్రి నిర్వహించిన కామ్రేడ్ నర్ల భిక్షపతి సంతాప సభకు ఆయన ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో నిర్మించిన నర్ల భిక్షపతి స్మారక స్థూపాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్యతో కలిసి జాన్‌వెస్లీ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..కామ్రేడ్ నర్ల భిక్షపతి గ్రామ ఉపసర్పంచ్‌గా ప్రజలకు విశేష సేవలు అందించారని, పేదల పక్షపాతిగా ప్రజాసమస్యలు పరిష్కరించడంలో సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారన్నారు. నమ్మిన సిద్ధాంతం కొరకు చివరి వరకు ఎర్రజెండా నీడలో కొనసాగి అమరుడైన కామ్రేడ్ నర్ల భిక్షపతి మనందరికి ఆదర్శం అన్నారు. రాజకీయ దాడులు, కోర్టు కేసులను ధైర్యంగా ఎదుర్కొని పార్టీని నిలబెట్టడంలో, బలోపేతం చేసేందుకు జీవితాంతం కృషి చేసిన భిక్షపతి ఆశయా సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళులు అన్నారు.

సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ.. నమ్మిన సిద్ధాంతం కొరకు కడవరకు ఎర్ర జెండా దించని నాయకుడు కామ్రేడ్ నర్ల భిక్షపతి అని ఆయన సేవలను కొనియాడారు. జాపాల్ గ్రామానికి ఉపసర్పంచ్‌గా ఉంటూ ప్రజలకు అనేక సేవలు అందించారని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో రైతులను దగా చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ధోరణి కొనసాగిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏర్పుల నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు కె శ్రీనివాస్ రెడ్డి, గోరెంకల నర్సింహ, నాగిళ్ల శ్యామ్ సుందర్, మండల కమిటీ సభ్యులు కాళ్ల జంగయ్య, పులగళ్ల గోపాల్, లెనిన్, సుధాకర్ గౌడ్, మాజీ ఎంపిటిసి శేఖర్ రెడ్డి, యాట జగన్, నాయకులు కుకుడాల పాపిరెడ్డి, రవిరాజు, సీపీఐ నాయకులు నర్ల శ్రీశైలం, మాజీ ఎంపీపీ ఆవుల మల్లేష్, గ్రామ నాయకులు బక్కతట్ల ఐలయ్య, చరణ్, పార్టీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ఐక్యత, సమగ్రత, కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులు

- జన సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు
- భారతీయ జనతా పార్టీ మీర్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి





బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 23): జాతీయ వాద సంఘసంస్కర్త భారతీయ జన సంఘం నిర్వాహకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి కమ్యూనిటీ హాల్ 27వ వార్డులో కాంటెస్టెడ్ కార్పొరేటర్ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గ కాంటెస్టెడ్ శాసనసభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ హాజరు కాగా, ఎం ఎం సి బీజేపీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి నేతృత్వంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి తదితరులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... భారతదేశ ఐక్యత, సమగ్రత, కోసం తమ ప్రాణాలు అర్పించిన దేశంలో రెండు రాజ్యాంగాలు రెండు జెండాలు ఇద్దరు ప్రధానమంత్రులు ఒకే దేశంలో ఉండరాదని, ఆర్టికల్ 370 రద్దు చేయాలని అన్నారు. ఉద్యమ క్రమంలో 1953 జూన్ 23వ తేదీన బలిదానం కావడం జరిగిందని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ... గొప్ప జాతీయవాద నాయకుడు సంఘసంస్కర్త భారతీయ జన సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ప్రతి బూత్ ల్లో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఆయన కలలు కన్నా ఏక్ భారత్, శ్రేష్టభారత్, స్మరించుకోవలసిన అవసరం ఉంది అని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా ప్రతి పోలింగ్ బూతులలో చెట్లు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, మాజీ ప్రజాప్రతినిధులు కీసర హరినాథ్ రెడ్డి, ఏ భీమ్ రాజు, చిల్లంపల్లి రాజశేఖర్, దేవేందర్, గోలి శ్రీనివాసరెడ్డి, సాదు వేణుగోపాల్ రెడ్డి, మన్యం రవీందర్ రెడ్డి, ప్రదీప్, ప్రమోదు, కార్తీక సాగరు, మనీష్, రాఘవేందర్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, ప్రభాకర్ ఆచారి,ఆకుల రాజు, శివకుమార్ ఆచారి, కోట్ల గోపాల్, రుద్ర వెంకటేశు, లిక్కి కృష్ణారెడ్డి, చందు కృష్ణారెడ్డి, మల్లేష్ కృష్ణ భాస్కర్ సత్తయ్య అనిల్ అరవింద్ ఉపేందర్ బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు బూతు అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మ నిర్భర్ పథకంలో ఎంపికైన వీధి వ్యాపారస్తులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన బి జె ఎం సి కమిషనర్




గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 23)కమిషనర్ – డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశముల మేరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం మధ్యాహ్నం కమిషనర్ బి. శరత్ చంద్ర టౌన్ వెండింగ్ కమిటీ (టి వి సి) సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఆత్మ నిర్బర్ నిధి పథకంలో గుర్తించబడిన వీది విక్రేయదారులకు ఋణాలమంజూరి, రుణాలు చెల్లింపు తో పాటు డిజిటల్ ఆన్ బోర్డింగ్ శిక్షణ శిబిరం నిర్వహణ పై అవగాహన కల్పించారు. అనంతరం వీది విక్రేయదారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డు జారీ చేశారు. వీధివిక్రయదారులకు వ్యక్తిగత బ్యాంకు ఖాతాలను సైతం అధికారులు తెరిపించారు. గ్రూపుల ఏర్పాటు చెసి బ్యాంకు ద్వారా స్వయం ఉపాధి పి ఎం జె జె బి వై , పి ఎం ఎస్ బి వై పథకాల ద్వారా వీది విక్రేయదారులకు భీమా, ఆర్థిక మరియు అక్షరాస్యత పై సమీక్షించారు. ఈ సమావేశంలో కన్వేయర్, శ్రీలత , టి ఎం సి సభ్యులు,టిపిఎస్ డి. రాకేష్ , డాక్టర్ సత్య రత్న మెడికల్ ఆఫీసర్,ఎస్ ఐ ప్రభాకర్,ఎస్ బి ఐ మేనేజర్ నిఖిల్ , వీది విక్రేయదారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకు వందనం అనే కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాలలో మొక్కలు నాటారు





జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:23): మండల బి జే పి పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో సోమవారం నాడు అమ్మకు వందనం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మా నికి ముఖ్య అతిథిగా రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు పాల్గొన్నారు. ఎది ర రాజు మాట్లాడుతూ మన భారత ప్రధామంత్రి మోడీ పిలుపు మేరకు అమ్మకు వందనం అనే కార్యక్రమం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ పచ్చని చెట్లను నాట లని, అప్పుడే ప్రగతికి బాటలు వేస్తుంది అన్నాడు. అనంతరం మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు. అమ్మా వందనం అనే కార్యక్రమం ను మన దేశ ప్రధాన మంత్రి మోడీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషిచేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అటవీ ప్రాంతం లోని చెట్లు అంతరించింది అని ఆయన అన్నారు. మళ్లీ మనమందరం కలిసి అటవీ సంపదను పెంచే విధంగా చూసుకోవాలి అని ఆయన అన్నారు. చౌదరి గూడెం గ్రామంలో మొక్కలను నాటారు. రావిర్యాలా లో, ఎది ర లో ఘనంగా మొక్కలు నాటమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోనేరు శ్రీనివాస్. బీ జె పీ నాయకులు గొల్ల రాజు. శ్రవణ్. గంగా బాస్వరజ్, రవి. యాదగిరి. సింహ ద్రి. తరుణ్. తదితరులు పాల్గొన్నారు.

## మల్కారంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 23) : జనసంఘ్ వ్యవస్థాపకులు బీజేపీ సిద్ధాంతకార్త శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పిలుపు మేరకు లక్ష మొక్కలు నాటడమే లక్ష్యంగా రాజేంద్రనగర్ నియోజిక వర్గంమల్కారం గ్రామం బూత్ నెంబర్ 447,448 లో మాజీ బీజేపీ కిసాన్ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్వ్యూవ్ మెంబెర్ కొత్త శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈ.శ్రీశైలం, యూ.ప్రభాకర్, నర్సింగ్ రావు, ఎస్. శ్రీశైలం, డి. ప్రభాకర్, ఈ. కుమార్, శ్రీశైలం, ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులంతా చెడు అలవాట్లకు దూరంగా వుండాలి

- కొత్తూర్ జడ్‌పిహెచ్‌ఎస్‌లో విద్యార్థినీ, విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సులో సి.ఐ నర్సింహ్మారావు
- విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటిన సి.ఐ, ఎంఇఓ, ఉపాధ్యాయులు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 23): విద్యార్థులంతా చెడు అలవాట్లకు దూరంగా వుండి క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు, మండల విద్యాధికారి ఆంగోత్‌నాయక్‌లు సూచించారు. మత్తుపదార్థాలు, డ్రగ్స్ వాడకంతో కలిగే నష్టం, అనర్థాలను విద్యావంతులు, యువత, విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని వారు కోరారు. కొత్తూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సి.ఐ నర్సింహ్మారావు ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంతో అనారోగ్యసమస్యలతో పాటు కుటుంబాలు చిద్రమైతాయని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులంతా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్యసాధనకు పట్టుదలతో విద్యాభ్యాసం చేయాలని సూచించారు. అనంతరం సి.ఐ నర్సింహ్మారావు, ఎంఇఓ ఆంగోత్‌నాయక్‌లు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, పోలీసు ఉద్యోగులతో వివిధ రకాల మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు. ఆయా శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# నార్సింగ్ మున్సిపాలిటీలో ప్లాస్టిక్ కవర్ల వాడే దుకాణాలపై తనిఖీలు

## మున్సిపల్ అధికారులతో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తి షాప్ సీజ్ చేశారు

గండిపేట్ మేజర్ న్యూస్( జూన్ 23) నార్సింగి మున్సిపాలిటీ లో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కొరకు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని గండిపేట్ గ్రామంలో దుకాణాలను మున్సిపల్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేయడంతో పాటు. ట్రేడ్ లైసెన్స్ లు లేని దుకాణాలకు జరిమానాలు విధించారు. సుమారుగా 150 కేజీల ప్లాస్టిక్ నీ స్వాధీనం చేసుకొనీ మరియు ట్రేడ్ లైసెన్స్ లేనివారికి ప్లాస్టిక్ వాడుతున్న వారికి 20000/- రూపాయల జరిమానా విధించామని అధికారులు వెల్లడించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ. గండిపేట గ్రామంలో నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ వాడుతున్న షాపుల ను తనిఖీలు చేపట్టామని వెల్లడించారు . తనిఖీలు చేపిస్తున్న సమయంలో ఒక షాప్ యజమాని ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా నా ఇష్టం ఉన్నప్పుడు నేను తీసుకుంటాను. మీరు ఎవరు నాకు చెప్పడానికి అని అధికారులతో దురుసుగా ప్రవర్తించాలని తెలిపారు. దురుసుగా ప్రవర్తించిన



వ్యక్తి యొక్క షాపును సీజ్ చేయడం జరిగిందని అన్నారు . ఈ తనిఖీలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ , వార్డు ఆఫీసర్లు మరియు వార్డు జవాన్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో ఘనంగా శ్యాంముఖర్జీ బలిదాన్ దివాస్





నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 23): నందిగామ మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు వడ్ల అరవింద్‌చారి ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేపల్లి అశోక్‌గౌడ్ మాట్లాడుతూ దేశం కొరకు తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసిన శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అదేవిధంగా బిజెపి మండల అధ్యక్షులు అరవింద్‌చారి మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగా అని నినదించిన ధైర్యశాలి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. అనంతరం తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతో కలిసి వారు వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు చెన్నయ్య బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు ప్రవీణ్‌గౌడ్, ఎంకిరాల నర్సింహ్మ, హేమంత్‌నాయక్, విక్రాంత్, వేణు, కావలి సత్యం, అన్నారం శ్రీనివాస్ , జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సినిమా టీజర్ ఆవిష్కరించిన చేవెళ్ల మాజీ జడ్పీటీసీ

## -తెలంగాణలో సినీ పరిశ్రమ అభివృద్ధికి సీఎం కృషి -మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 23) : తెలంగాణలో సినీ పరిశ్రమను మరింతను అభివృద్ధి చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి అన్నారు. నగరంలోని ప్రసాద్ థియేటర్‌లో ఎస్‌ఎస్ మీడియా ఆధ్వర్యంలో పరమ పద శోపానం సినిమా టీజర్ విడుదల కార్యక్రమంకు చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి హాజరై టీజర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణలో ఎంతోమంది సినీ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణలో సినిమా పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారన్నారు.పరమ పద శోపానం సినిమా జూలై11న విడుదల కానుందని తెలిపారు.ఈకార్యక్రమంలో నిర్మాత సి.కళ్యాణ్, హీరో అర్జున్, హీరోయిన్ జెన్నిఫర్, నిర్మాత గుడిమెట్ల శివప్రసాద్, డైరెక్టర్ నాగశివ, మ్యూజిక్ డైరెక్టర్ డేవిడ్, నటినటులు బిల్లా ప్రసాద్, కోటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి



కందుకూరు, మేజర్‌న్యూస్( జూన్ 23): జన్‌సంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివని మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి అన్నారు.శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా సోమవారం కందుకూరు మండలం దెబ్బడగూడలో ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళ్ళర్పించారు. అనంతరం నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశాన్ని విడగొట్టే 370 జీవోను వ్యతిరేకిస్తూ పోరాటం చేసి భారత సమాఖ్య విఘాతాన్ని అడ్డుకునే ప్రయత్నంలో ప్రాణాలు వదిలిన గొప్ప నాయకుడు ముఖర్జీ అని దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కొంతం జంగారెడ్డి,మండల నాయకులు సురసాని భూమిరెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, కళ్లెం దయాకర్‌రెడ్డి, ఎల్మటి ఆశోక్‌రెడ్డి, రామకృష్ణ, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

## ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 23): పాఠశాల అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు సిరిపురం రవిందర్‌రెడ్డి అన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యూకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ సంయుకగా నిర్వహిస్తున్న (ఎఫ్) యంగ్ ఎర్త్ అండర్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సీజీఆర్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రజినికాంత్ బేస్ లైన్ సర్వే నిర్వహించి పాఠశాలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రధానోపాధ్యాయుల వద్ద నుండి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ... పాఠశాలలో వాటర్ హర్వెసిటంగ్, కంపోస్ట్ పిట్, డిక్టేర్ నో ప్లాస్టిక్‌జోన్, మదర్ ట్రీ, కిచెన్ గార్డెన్,సాయిల్ అండ్ సీడ్ మ్యూజియం, మెడిసినల్ గార్డెన్, రెన్యూవల్ ఎనర్జీ (సోలార్) ప్లాంటేషన్, ప్రిపరేషన్ ఆఫ్ విలేజ్‌జియోగ్రఫీ మ్యాప్ అండ్ రిపోర్ట్ ప్లాంటేషన్ వంటి కార్యక్రమాలకు తోడ్పడుతున్నందుకు సీజీఆర్ సంస్థకు పాఠశాల తరుపున ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 23): నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పహాడీ షరీఫ్ ఏ.ఈ ఎల్ వి సత్యనారాయణ ఓ ప్రకటనలు తెలిపారు. పహాడీ షరీఫ్ 11 కేవీ ఫీడర్ నిర్వహణలో మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పహాడీ షరీఫ్ దర్గా, ఎస్సీ బస్తి, అక్బర్ ఫంక్షన్ హాల్, జిపి ఆఫీస్, పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. 11కేవీ మామిడిపల్లి ఫీడర్ లో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మామిడిపల్లి, అలీ గూడా, మంచు టౌన్షిప్, 777 లైన్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని అన్నారు. కావున ప్రజలు సహకరించాలని ఏఈ ఎల్ వి సత్యనారాయణ కోరారు.

# బి.ఎం.సిలో దేశీయ చెట్ల మొక్కలను నాటే కార్యక్రమం

★దేశ సమైక్యత, సమగ్రత కోసం పోరాటం చేసిన మహోన్నత దేశ భక్తుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ – అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 23):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ళ గూడెం రామకృష్ణారెడ్డి,రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆదేశాలతో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు మరియు అల్మాస్గూడ శివాజీ చౌక్ యందు నిర్వహించినటువంటి దేశీయ చెట్ల మొక్కలను నాటే కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు హాజరై శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మహిళా మోర్చా నాయకురాలు, వివిధ మోర్చాల నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## జులై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి - రాష్ట్రంలోని కార్మిక సంఘాల పిలుపు




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : కార్మికుల హక్కులను హరించడంతో పాటు వారి శ్రమతో బడా పరిశ్రామిక వేత్తలకు సంపద సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను వేగవంతం చేసిందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయ వంతం చేయాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. సమ్మె విజయవంతం సికింద్రాబాద్ లోని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో సోమవారం వివిధ కార్మిక సంఘాల సంయుక్తం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వారంతా మోడీ ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటానికి ముక్తకంఠంతో సంఘీభావం తెలిపారు. రాష్ట్రంలో పనిచేయుచున్న పారిశ్రామిక, ప్రభుత్వ రంగ, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, అసంఘటితరంగా, ఆటో, హమాలి, గిగ్ వర్కర్స్, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, జిహెచ్ఎంసి, గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ లాంటి లక్షలాదిమంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయడం ద్వారా నరేంద్ర మోడీ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ నాయకులు ఆర్డీ చంద్రశేఖర్, విజయ్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎస్ బాలరాజ్, ఎం నరసింహ, హెచ్ఎంఎస్ నాయకులు జి ఉదయ భాస్కర్ రావు,రెబ్బ రామారావు, సీఐటీయూ నాయకులు పాలడుగు భాస్కర్, జె వెంకటేష్, ఐఎఫ్టీయూ నాయకురాలు అనురాధ, టీఎన్టీయూసీ నాయకుడు ఎంకే బోస్, టీయూసీఐ నాయకుడు యూ ప్రవీణ్ పాల్గొని మాట్లాడుతూ భరత్, పాకిస్తాన్ యుద్ధ వాతావరణ నేకద్యంలో గతంలో మే 20న ఇచ్చిన సార్వత్రిక సమ్మె పిలుపును వాయిదా వేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఇదే అదునుగా భావించినటువంటి కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చేందుకు కార్యాచరణను కేంద్రం మరింత వేగం చేసిందని ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని కార్మికుల శ్రమను దోచి పెట్టుబడిదారులకు అప్పజెప్పేందుకు కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటలు పనిదినం స్థానంలో 12 గంటల పనిదినంగా మార్చేందుకు ప్రయత్నిస్తుందని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. స్వాతంత్రానికి ముందే ఎన్నో పోరాటాల ఫలితంగా కార్మిక వర్గం సాధించుకున్న కార్మికులకు యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, యాజమాన్యాలతో హక్కులకై చర్చించే హక్కు, సమస్య పరిష్కారానికి సమ్మె నిర్వహించే హక్కు తదితర చట్టాలను ప్రస్తుత కోడ్లలో లేకుండా చేయటం దుర్మార్గమని మండిపడ్డారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కార్మికుల పని గంటలను తగ్గించాల్సింది పోయి పెంచడం వల్ల కార్మికులపై తీవ్ర పని భారం పడుతుందని వారు అన్నారు. కార్మిక చట్టాలైనటువంటి పిఎఫ్, ఈఎస్ఐ కార్మికులకు అందటం లేదని ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ స్కీం రద్దు చేయడం ద్వారా అనేక సంవత్సరాలు ఉద్యోగాలు నిర్వహించిన ఉద్యోగులు ఉట్టి చేతులతో ఇంటికి వెళ్లే పరిస్థితులు వస్తున్నాయని, కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి పెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన చట్టాలను కార్మికులపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నదని, గతంలో కరోనా సమయంలో రైతు చట్టాలను మార్చి రైతులకు అన్యాయం చేయాలని చూస్తే దేశంలో ఉన్నటువంటి రైతాంగం పోరాటాలు నిర్వహించి ఆ రైతు చట్టాలను రద్దు చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల పరిరక్షణకై పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాస్, కృష్ణమూర్తి, సిఐటియు నాయకులు కుమార స్వామి, హెచ్ ఎం ఎస్ నాయకులు అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ కె నగర్ లో రూ 40 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆర్ కె నగర్ లో దాదాపు 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పను మల ను సోమవారం కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ప్యాచ్ వర్క్స్ తరహాలో చేపట్టనున్న ఈ పనులలో ఆర్. కె నగర్, శ్రీకృష్ణ నగర్, బలరాంనగర్ తదితర కాలనీ లలో మిగిలిన చిన్న రోడ్లను కూడా పూర్తి చేయనున్నమని తెలిపారు. దీంతో ఆర్ కె నగర్ లో దాదాపు సీసీ రోడ్లు పూర్తి అయిన ట్లేనని చెప్పారు. ఆర్ కె నగర్ కాలనీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. అనంత రం ఆయన, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి, సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, రమేష్, వాటర్ వర్క్స్ మురళి, ఎస్ఎఫ్ఏ వసంత, కాంట్రాక్టర్ రవి, కాలనీవాసులు ప్రభాకర్, శాస్త్రీ, హరినాథ్, పుల్లారావు, సంప త్, వేణు, ప్రకాశన్ గణేశన్, శాస్త్రీ,సంపత్, మల్లేష్, బీజేపీ నాయకులు శ్రీధర్, హరీష్, నందుయాదవ్, సూరజ్ సింగ్, నాని, శ్రీనివా స్, వేణుయాదవ్, సాయిపటేల్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోని చిన్న వ్యాపారవేత్తలకు వాహన ఫైనాన్సింగ్ సులభతరం

### - మహావీర్ ఫైనాన్స్ రూ. 200 కోట్ల నిధుల సేకరణ



హైదరాబాద్ , మేజర్ న్యూస్: వాడిన వాణిజ్య, ప్రయాణిక వాహనాల రుణాల్లో నైపుణ్యం కలిగిన చెన్నై కేంద్రంగా ఉన్న ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన మహావీర్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్, ?200 కోట్ల నిధులను సమీకరించి నట్లు ఈ రోజు ప్రకటించింది. ఈ రౌండ్‌కి ఎలేవేషన్ కాపిటల్ నాయకత్వం వహించగా, ఇప్పటికే ఉన్న పెట్టుబడిదారులు అయిన బనియన్ ఫైనాన్స్, ఫస్ట్ బ్రిడ్జి కాపిటల్ ఇందులో పాల్గొన్నారు. ఈ పెట్టుబడి మహావీర్ ఫైనాన్స్ బలమైన వ్యాపార నమూనా, నైపుణ్యాలపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూపుతుందని మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ దూగర్ సీఎఫ్ఓ డిప్యూటీ ఎండీ ప్రవీణ్ దూగర్ అన్నారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి, కర్ణాటక రాష్ట్రాల్లో 80కి పైగా బ్రాంచ్‌లు నిర్వహిస్తూ, 20,000ం యాక్టివ్ కస్టమర్లకు సేవలు అందిస్తోందన్నారు. సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ దూగర్ సీఎఫ్ఓ డిప్యూటీ ఎండీ ప్రవీణ్ దూగర్ నేతృత్వం వహిస్తున్నారు. సిఇఓ దీపక్ దూగర్ మాట్లాడుతూ భారతదేశంలో బ్యాంకింగ్ సేవలు అందని వర్గాలకు నాలుగు దశాబ్దాలుగా మేము అందించిన సేవలకు ఇది గుర్తింపుగా భావిస్తున్నాం. సిఎఫ్ఓ ప్రవీణ్ దూగర్ మాట్లాడుతూ చిన్న వ్యాపారాలు మరియు మొదటి సారి వాహనం కొనుగోలు చేయాలనుకునే కస్టమర్లను మేము శక్తివంతంగా తయారుచేయడమే మా ప్రధాన లక్ష్యం. ఎలేవేషన్ కాపిటల్ భాగస్వామి మృదుల? అరోరా మాట్లాడుతూ భారతదేశంలో ఫైనాన్షియల్ సర్వీసుల ప్రాప్తిని విస్తరించడం చిన్న రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్ల అవసరాలను అవగతం చేసుకోవడం లక్ష్యంమన్నారు. సంస్థ 40కి పైగా రుణదాతలతో సంబంధాలను ఏర్పరచుకుందని తాము విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

## భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ పుణ్యతిథి సందర్భంగా నివాళులు అర్పించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



హైదరాబాద్, మేజర్ న్యూస్: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప రాజకీయ నాయకుడు, విద్యావేత్త అయిన డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ పుణ్యతిథి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం సోమవారం హైదరాబాద్ రామనగర్‌లోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. పుణ్యతిథి సందర్భంగా గవర్నర్ గారు డా. ముఖర్జీ దేశాభిమానం, సమాజంపై చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. దేశానికి ఆయన అందించిన మార్గదర్శకత్వం, విలువల పట్ల ఆయన ఉన్న నిబద్ధత యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు.



# గృహిణి అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 23):గృహిణి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పహాడీ షరీఫ్ ఎస్సై లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం. బీహార్ రాష్ట్రానికి చెందిన సందీప్ రామ్, జీవనోపాధి కోసం 2 సంవత్సరాల క్రితం తన భార్య పిల్లలతో కలిసి, జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీకి వచ్చి కెనరా బ్యాంక్ సమీపంలో ఉంటున్నారు. సంజిత్ రామ్ కూలీ పని చేస్తుండగా, అతని భార్య రీనా దేవి(39) ఫంక్షన్ హాల్ లో పనికి వెళ్ళేది. అయితే పది రోజుల నుండి అతని భార్య రీనా దేవి మహారాష్ట్రకు చెందిన తన సహోద్యోగితో మాట్లాడుతుండడం గమనించి, తన భార్యను మందలించాడు. ఈనెల 22న ఉదయం 11:30 గంటలకు అతని భార్య తన పిల్లలకు యాను తనకు ఫోన్ చేస్తున్నాడని, పది నిమిషాల్లో వస్తానని పిల్లలకు చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయి, తిరిగి ఇంటికి రాలేదు. సంజీత్ రామ్ తన భార్య రీనా దేవి నెంబర్ కు, యాను నెంబర్ కు ఫోన్ చేయగా అది స్విచ్ ఆఫ్ అని ఉంది. దీంతో తన భార్య గురించి చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని సంజిత్ రామ్ పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.